నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

శుక్రవారం | మార్చి 21, 2025 | www.navatelangana.com

రాష్ట్ర బడ్జెట్‌లో ప్రాధాన్యత రంగాల విస్మరణ

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి
- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సమావేశంలో జూలకంటి

నవ తెలంగాణ -నల్లగొండప్రాంతీయప్రతినిధి



రాష్ట్ర బడ్జెట్‌లో ప్రాధాన్యత రంగాలను విస్మరించిందని, కేంద్రంలో ఉన్న బీజేపీ, రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడానికి బడ్జెట్‌లలో ఎలాంటి నిధులను కేటాయించలేదని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి విమర్శించారు. గురువారం నల్లగొండలోని దొడ్డి కొమరయ్య భవన్‌లో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున అధ్యక్షతన నిర్వహించిన ఆ పార్టీ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. పెరుగుతున్న ధరలకనుగుణంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్‌లో అంకెలు కేటాయించాయే తప్పా, కేటాయించిన అంకెలు ప్రజల అవసరాలకనుగుణంగా లేవన్నారు. బడ్జెట్‌లో ఆధాయ, వ్యయాల మధ్య చాలా తేడాలున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అత్యంత ప్రాధాన్యత రంగాలైన విద్య, వైద్యం, వ్యవసాయ, సంక్షేమ, సాగునీటి, గ్రామీణాభివృద్ధి, పట్టణాభివృద్ధిలకు కేటాయించిన బడ్జెట్ కేటాయింపులు తక్కువగా ఉన్నాయన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి చేసిన వాగ్దానాల అమలుకు కనీసం రెండంతల బడ్జెట్ పెంచితే తప్పా చాలదన్నారు. బడ్జెట్‌లో మిగిలిన రైతు రుణమాఫీ, రైతు భరోసా, మహాలక్ష్మి పథకం, కొత్త అసరా ఫించన్లు, వ్యవసాయ కార్మికులకు ఆత్మీయ భరోసాను ఎప్పటి నుండి అమలు చేస్తారో స్పష్టంగా పేర్కొనలేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భారీబడ్జెట్‌లు, కోతలు, ప్రజలపై భారాలు మోపుతూ పెట్టుబడిదారులకు, కార్పొరేటు శక్తులను కొన్ని లక్షల కోట్ల నుండి రుణ విముక్తులను చేస్తున్నాయన్నారు. ప్రజలను సమస్యల నుండి ప్రక్కదారి పట్టించడానికి కేంద్ర ప్రభుత్వం డిలిమిటేషన్, హిందీభాషను ప్రజలపై రుద్దుతుందన్నారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసే వరకు ప్రజలను కలుపుకోని సమరశీల ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు.

ఆ పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర బడ్జెట్లో వెనకబడిన ప్రాంతాల అభివృద్ధికి, ప్రజల కనీస సౌకర్యాలు కల్పించడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నాయో పేర్కొనలేదన్నారు. రబీ సీజన్‌లో వస్తున్న వరిపంటను కొనుగోలు చేయడానికి కేంద్రాలను ప్రారంభించాలని, కొనుగోలు కేంద్రాలు కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారు. సాగునీటి ప్రాజెక్టులకు నిధులు తక్కువ కేటాయిస్తే ఎప్పటి వరకు పూర్తవుతాయని ప్రశ్నించారు. ఎండిపోతున్న పంటలను కాపాడటానికి చివరి ఆయకట్టు వరకు నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఎల్‌బీసీ సొరంగంలో మరణించిన కార్మికులకు పెద్ద మెత్తంలో ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. అంతకుముందు ఎస్ఎల్‌బీసీ సొరంగంలో మరనించిన కార్మికులు, ఇంజనీర్లకు సంతాపం ప్రకటించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా సీపీఐ(ఎం) నాయకులు తిరందాసు గోపి 8వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి విప్లవ జోహార్లు అర్పించారు. ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, నారి అయిలయ్య, డబ్బికార్ మల్లేషం, బండ శ్రీశైలం, పాలడుగు నాగార్జున, ప్రభావతి, సిహెచ్ .లక్ష్మీనారాయణ, సయ్యద్ హాషం, వి. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

చదువుతోనే అభివృద్ధి

- రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి



నవతెలంగాణ -నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

మహిళ చదువుకుంటే కుటుంబంతోపాటు, సమాజం, తద్వారా దేశమే అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం నల్గొండ జిల్లా కేంద్రంలోని రామగిరి లో ఉన్న మహిళా డిగ్రీ కళాశాలలో రూ.కోటీనిధులతో నిర్మించిన అదనపు తరగతి గదులను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ చదువు ప్రతి ఒక్కరికి చాలా ముఖ్యమని, కుటుంబాలు బాగుపడాలంటే ప్రతి ఒక్కరూ చదువుకోలన్నారు. ఇంటర్మీడియట్ విద్య జీవితాన్ని మార్చే సమయమని, కష్టపడి చదివి పైకి రావాలని, సూచించారు. నిర్మాణంలో ఉన్న మరో నూతన బ్లాక్ ను త్వరలోనే ప్రారంభిస్తామని ,ప్రభుత్వం విద్యాభివృద్ధిలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 65 ఏటీసీలను మంజూరు చేసిందని, నల్గొండ ఏటిసిని త్వరలోనే ప్రారంభించినట్లు తెలిపారు.

కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లోనూ సాధికారత సాధించేందుకు విద్య చాలా ముఖ్యమన్నారు. అందువల్ల విద్యార్థిను లు బాగా చదువుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, ప్రతీక్ ఫౌండేషన్ చైర్మన్ గోనారెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరాజు, మున్సిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ రమేష్,ఇతర అధికారులు పాల్గొన్నారు. న్నారు.

పెట్రోల్ పంపు, రెస్టారెంట్ ఏర్పాటుకు స్థల పరిశీలన

అనంతరం మంత్రి ఎస్ ఎల్ బి సి కాలని ప్రభుత్వ మెడికల్ కళాశాల పక్కన మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించే పెట్రోల్ పంపు, రెస్టారెంట్ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించారు. కాగా 381 సర్వే నంబర్ లో పెట్రోల్ పంపు, రెస్టారెంట్ మహిళా సమాఖ్యల ద్వారా నిర్వహించేందుకుగాను రెండు ఎకరాల స్థలాన్ని సిద్ధం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. అనంతరం ఎస్ఎల్‌బీసీ బత్తాయి మార్కెట్లో నిర్మాణంలో ఉన్న తాగునీటి వాటర్ ట్యాంక్ ను తనిఖీ చేశారు .వాటర్ ట్యాంకు పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆమె వెంట డీఆర్డిఓ శేఖర్ రెడ్డి తో పాటు, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ తదితరులు ఉన్నారు.



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

నవతెలంగాణ-మర్రిగూడ

మండలంలోని లెంకలపల్లి గ్రామంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన బిజ్జాల శ్రీదేవికి రూ.27,000,వరికుప్పల గంగయ్య రూ.7,500, ఐతగొని పింకీకి రూ.5,000 ల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గురువారం కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్ అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు అయితగోని వెంకటయ్య,ఏర్పుల శ్రీశైలం,చాపల రవి, పెంబళ్ల గిరి, మేతరి శంకర్, పెంబళ్ల లింగయ్య పగిల్ల హరీష్, దాసరి వెంకన్న, దామెర మల్లేష్, చాపల మల్లయ్య,ఎ ర్పుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ యువ వికాసం నిబంధనలు తక్షణమే మార్చాలి

- రిషారియా ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రియదర్శిని మేడి

నవ తెలంగాణ- నకిరేకల్



రాజీవ్ యువ వికాస్ పథకంలో నిరుద్యోగ యువతకు చిక్కులు పడుతున్నారని రిషారియా ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రియదర్శిని మేడి అన్నారు. గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డులకు అవకాశం కల్పించకపోవడంతో 12 సంవత్సరాలుగా కొత్త రేషన్ కార్డులు దరఖాస్తు చేసుకునే అవకాశం లేక పెళ్లిళ్లు జరిగి వేరుగా నివాసం ఉంటున్న ఎందరో యువకులు ఇంకా తల్లిదండ్రుల రేషన్ కార్డులోనే కొనసాగుతూ వచ్చారన్నారు. కానీ ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం నూతన రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించడంతో నిబంధనలు ప్రకారం పాత రేషన్ కార్డులు డిలీట్ అయితేనే కొత్త రేషన్ కార్డుకు దరఖాస్తు చేసుకునే పరిస్థితి ఉండడంతో పలువురు యువకులు డిలీట్ ఆప్షన్ ద్వారా పాత రేషన్ కార్డులు డిలీట్ అయ్యారన్నారు. ఇంతకుముందు పాత కార్డు డిలీట్ అయిన కారణంగా ఆ నెంబర్ కొడితే దరఖాస్తులు రిజెక్ట్ అవుతున్నాయని చెప్పడంతో యువకులు నిరుత్సాహ పడుతున్నారన్నారు. వెంటనే అధికారులు స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.

విద్యుద్ఘాతంతో గిరిజన రైతు మృతి



నవతెలంగాణ -పెద్దవూర

చేపలచెరువు వద్ద విద్యుద్ఘాతంతో గిరిజన రైతు మృతి చెందిన ఘటన గురువారం మండలంలోని నాయినవానికుంట తండాలో జరిగింది. ఎస్ఐ వీరబాబు తెలిపిన వివరాల ప్రకారం... నాయనవానికుంట తండాకు చెందిన రామావత్ కృష్ణ (36) గ్రామ శివారులో తన వ్యవసాయ భూమిలో ఉన్న చేపల చెరువులో మోటార్ ద్వారా నీళ్లు పెట్టడానికి వెళ్లాడు. ఉదయం 5.30 గంటల సమయంలో మోటారు ఆన్ చేసే క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుద్ఘాతానికి గురై పడిపోయి ఉన్నాడు. కొద్దిసేపటి తర్వాత గ్రామస్తులు వెళ్లి అతన్ని 108 అంబులెన్స్ లో నాగార్జునసాగర్ ప్రభుత్వ హాస్పిటల్ కి తీసుకువెళ్లారు. డాక్టర్లు పరీక్షించి అప్పటికే మృతి చెందారని తెలిపారు.మృతునికి కుమారుడు, కుమార్తె వున్నారు. మృతుని భార్య రమావత్ జ్యోతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.



సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయాలి

నవతెలంగాణ-చిట్యాల

సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేయడంలో పాలక పక్షాలు విఫలమయ్యాయని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొంతల చంద్రారెడ్డి విమర్శించారు. మండలంలోని వెలిమినేడు గ్రామంలో గురువారం సీపీఐ(ఎం), రైతు సంఘాల ఆధ్వర్యంలో ఎండిపోయిన వారి, మిర్చి పంటలను పరిశీలించి, రైతులను కలిసి వివరాలు తెలుసుకొని మాట్లాడారు.పిలాయిపల్లి, ధర్మారెడ్డి పల్లి,ఉదయ సముద్రం వంటి నీటి పారుదల ప్రాజెక్టులు పూర్తి స్థాయిలో పనులు చేయాలని డిమాండ్ చేశారు. కాల్వలు పెండింగ్లో ఉండటం వల్ల ఇక్కడి భూ గర్భ జలాలు అడుగంటి పంట పొలాలు ఎండి, రైతాంగం తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు.రైతులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను రేవంత రెడ్డి ప్రభుత్వం అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు అరూరి శ్రీను, మండల అధ్యక్షులు బొబ్బిలి సుధాకర్ రెడ్డి,లడే రాములు, సిపిఎం , రైతు సంఘం మండల నాయకులు నెలికంటి నర్సింహా, పంది నరేష్, మెట్టు నర్సింహా, సుర్కంటి మోహన్ రెడ్డి,అరూరి శంభయ్య,చిర్రగోని లింగయ్య,కందాటి యాదిరెడ్డి, సుర్కంటి నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద స్థలాన్ని పరిశీలించిన సీఈ

- షార్ట్ సర్క్యూటే ప్రమాదానికి కారణం

నవతెలంగాణ- నాగర్జునసాగర్



నాగార్జునసాగర్ ప్రధాన డ్యాం సమీపంలో జరిగిన అగ్ని ప్రమాద స్థలాన్ని గురువారం నాగార్జునసాగర్ ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ అజయ్ కుమార్ సందర్శించి పరిశీలించారు. బుధవారం సాయంత్రం నాగార్జునసాగర్ ప్రధాన డ్యాం ప్రధాన ముఖ ద్వారం నుండి వ్యూ పాయింట్ వరకు ఎడమవైపున వద్ద అగ్ని ప్రమాదం సంభవించి పూర్తిగా కాలిపోయిన విషయం తెలిసిందే. ఈ అగ్నిప్రమాదంలో ఆ ప్రాంతంలో ఉన్నటువంటి సీసీ కెమెరా వైర్లు, కరెంటు సరఫరా అయ్యే కేబుల్స్ పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ సంఘటనపై ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ అజయ్ కుమార్ సంఘటనా స్థలాన్ని పరిశీలించి అగ్ని ప్రమాదానికి కారణాలు ప్రమాదం తీవ్రత జరిగిన నష్టం పై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగార్జునసాగర్ ప్రధాన డ్యాంఎడమవైపు ఉన్న వ్యూ పాయింట్ కేంద్రం వద్ద హై టెన్షన్,220కేవీ విద్యుత్ వైర్లు ఒకదానికొకటి రాసుకున్న కారణంగా నిప్పురవ్వలు ఆ ప్రాంతంలో ఉన్న ఎండిపోయిన గడ్డి పై పడి మంటలు చెలరేగినట్లుగా నిర్ధారించామన్నారు. ఈ ప్రమాదంలో ఆ ప్రాంతంలో ఉన్న విద్యుత్ సరఫరా కేబులు వైర్లు,ప్రధాన డ్యాం పై ఉన్న సీసీ కెమెరాలు సంబంధించిన వైర్లు పూర్తిగా దగ్ధమైనాయని తెలిపారు. ప్రమాదం వలన జరిగిన నష్టాన్ని అంచనా వేయడానికి మెజర్మెంట్స్ తీసుకొని పూర్తి నివేదికను అందజేయాలని స్థానిక అధికారులను ఆదేశించామన్నారు. భవిష్యత్తులో ఎటువంటి అగ్నిప్రమాదాలు జరగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని, అవసరమైతే కేబుల్ వైర్లను ఐరన్ పైపులలో పెట్టి కేబుల్ లైన్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. ఆయన వెంట డ్యాం ఇన్‌చార్జి ఎస్ఈ శ్రీధర్ రావు, ఈఈ మల్లికార్జునరావు, ఎస్పిఎఫ్ఆర్ఐ శ్రీనివాసరావు , జేఈలు,ఏఈలు ఉన్నారు.

ఫ్లైఓవర్ అండర్ గ్రౌండ్‌లో ... అత్యాధునిక మార్కెట్

- ఎమ్మెల్యే బీఎల్ఆర్

నవతెలంగాణ-మిర్యాలగూడ



పట్టణంలోని హనుమాన్ పేట ఫ్లైఓవర్ అండర్ గ్రౌండ్‌లో అత్యాధునిక మార్కెట్ ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే బీఎల్ఆర్ తెలిపారు. గురువారం పట్టణంలోని ఫ్లైఓవర్ అండర్ లో ఉన్న ఖాళీ స్థలాన్ని బైక్స్ పార్కింగ్, ఫ్రూట్, వెజిటేబుల్ మార్కెట్ ఏర్పాటు చేసి ప్రధాన రహదారి పై ఉన్నటువంటి చిరువ్యాపారులను మార్కెట్ కి తరలించే ప్రయత్నంలో భాగంగా సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, డీఎస్పీ రాజశేఖర్ రాజు, తహసీల్దార్ హరిబాబు మున్సిపల్ కమిషనర్ ఎండి.యూసుఫ్ తో కలిసి స్థలాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఉన్న పరిస్థితులు ఇప్పుడు లేవని, హౌసింగ్ బోర్డ్ నుండి హనుమాన్ పేట ఫ్లైఓవర్ వరకు ముఖ్యంగా సాగర్ రోడ్‌లో విపరీతమైన ట్రాఫిక్ పెరిగినందున వీధి వ్యాపారుల తోపుడు బండ్లతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని చెప్పారు. ప్రజల నుండి పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందుతున్న నేపథ్యంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయక తప్పడం లేదన్నారు. తోపుడుబండ్ల వారి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని, ఫ్లైఓవర్ కింద అన్ని సౌకర్యాలతో ప్రత్యన్న ఏర్పాట్లు చేసేందుకు నిశ్చయించామన్నారు. ఎఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శేషగిరి శర్మ, మున్సిపల్ డీఈ వెంకన్న, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

మిర్యాలగూడ నియోజకవర్గంలో విద్యుత్ సమస్య రాకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కోరారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే అసోసియేషన్ లో విద్యుత్ అధికారులు మిల్లర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజవర్గంలో అత్యధికంగా రైస్ మిల్లులు ఉండటం వల్ల విద్యుత్ వినియోగం పెరిగిందని దానికి అనుగుణంగా విద్యుత్ సరఫరా కాకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు అవసరానికి అనుగుణంగా విద్యుత్ సరఫరా చేసేందుకు ప్రత్యేక లైన్లు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. విద్యుత్ సమస్యపై అసెంబ్లీలో తాను చేసిన మాటలను ప్రతిపక్షాలు వక్రీకరించి అవమాన పరుస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్కో సిఈ బిక్షపతి, ఎస్సీ వెంకటేశ్వర్లు డి ఈ శ్రీనివాస్, మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, వెంకటరమణ చౌదరి, అధికారులు ,మిల్లర్లు పాల్గొన్నారు.

డ్రగ్స్, గంజాయిని తరిమికొట్టాలి

- మిర్యాలగూడలో 2 కేరన్
- డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవినాయక్

నవతెలంగాణ-మిర్యాలగూడ



డ్రగ్స్,గంజాయి వంటి మాదకద్రవ్యాలను నేటి యువత తరిమికొట్టాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవినాయక్ కోరారు.భగత్ సింగ్ స్మారక విద్యార్థి యువజనోత్సవాలలో భాగంగా గురువారం మిర్యాలగూడ పట్టణంలో ఎస్ఎఫ్ఐ,డీవైఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలో డ్రగ్స్ గంజాయి మాదకద్రవ్యాలు నిర్మూలించాలని 2 కే రన్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత ఇక చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా వాటిని అధిగమించి చదువుల్లో,సేవా కార్యక్రమాల్లో,క్రీడా రంగాల్లో ముందుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు పతాని శ్రీను, ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షకార్యదర్శులు జగన్ ,సైదా నాయక్,డీవైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి పల్ల భిక్షం, ఎస్ఎఫ్ఐ దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న, రమేష్, శివ, వంశీ, రాజు, అఖిల్,మహేష్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.



నార్కట్‌పల్లి : యువత గంజాయి, డ్రగ్స్ కు దూరంగా ఉండాలని ఎస్ఐ క్రాంతి కుమార్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక్ల పోలీస్ స్టేషన్ లో భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా ఎస్ఎఫ్ఐ , డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో రూపొందించిన సే నో టు డ్రగ్స్ పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. మిషన్ పరివార్తన పేరుతో గంజాయి, డ్రగ్స్ అరికట్టడానికి పోలీస్ యంత్రాంగం కృషి చేస్తుందన్నారు .యువతను చైతన్యం చేస్తున్న ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ ఐ నాయకులను అభినందించారు. డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణ త్యాగం చేసిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల వర్ధంతి సందర్భంగా బైక్ ర్యాలీ, రక్త దాన శిబిరాలు, శ్రమదానాలు, మొదలగు కార్యక్రమాలు నిర్వహిస్తు యువత చెడు మార్గం పట్టకుండా మంచి మార్గం లో వెళ్లే విధంగాగా ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం లో ఎస్ఎఫ్ఐ నకిరేకల్ డివిజన్ కార్యదర్శి ముస్కు రవీందర్, డి వై ఎఫ్ ఐ మండల కార్యదర్శి అమనగంటి వేణు, అర్జున్, శివ, నగేష్, రఘు, కిరణ్, గోపీ తదితరులు పాల్గొన్నారు

2024 పదోతరగతి మూల్యాంకన రెమ్యూనరేషన్ వెంటనే చెల్లించాలి



- టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శిఎం. రాజశేఖర్ రెడ్డి

నవతెలంగాణ -క్లాక్ టవర్

2024 సంవత్సరపు పదో తరగతి పరీక్షల పేపర్ మూల్యాంకన చేసిన ఉపాధ్యాయులకు రెమ్యునరేషన్ ఇవ్వాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.రాజశేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం నల్లగొండపట్టణకేంద్రంలోని జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం ఎదుట ఆ సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆ సంఘ అధ్యక్షులు బక్కా శ్రీనివాసా చారి గారి అధ్యక్షతన నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపటి నుండి నుండి 10వ తరగతి పరీక్షలు ప్రారంభం అవుతున్నాయని, ఇప్పటివరకు 2024 సంవత్సరపు పదవ తరగతి పరీక్ష ల పేపర్ మూల్యాంకన చేసిన ఉపాధ్యాయులకు రెమ్మునరేషన్ ఇవ్వకపోవడం శోచనీయం అన్నారు. పేపర్ మూల్యాంకనం చేసిన ఉపాధ్యాయులు ఒక సంవత్సరం కాలం పాటు రెమ్యూనరేషన్ కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి ఈ ప్రభుత్వంలో దాపురించిందన్నారు. పదవ తరగతి పరీక్షలు పూర్తయ్యే లోపు మూల్యాంకన రెమ్యూనరేషన్ ను వారి ఖాతాలో జమ చేయకపోతే పదవ తరగతి పరీక్షల మూల్యాంకనం బహిష్కరిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జి నాగమణి," జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం, ఉపాధ్యక్షులు నర్రా శేఖర్ రెడ్డి, జిల్లా కార్యదర్శులు యాట మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గేర నరసింహ, నలపరాజు వెంకన్న, మురలయ్య పగిళ్ళ సైదులు, వేదశ్రీ, కొమర్రాజు సైదులు, నరసింహమూర్తి, యరనాగుల సైదులు, శ్యామ్ వివిధ మండలాల బాధ్యులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు. .

6గ్యారంటీలు ప్రజలకు అందించాలి



- బంగారి గడ్డలో సీపీఐ(ఎం) ఇంటింటి సర్వే

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారెంటీ ల హామీలను అమలు చేసి వెంటనే పేదలకు అందించాలని సీపీఐ(ఎం) టూ టౌన్ కార్యదర్శి భవాండ్ల పాండు, జిల్లా కమిటీ సభ్యులు ఎండి.ఆయూబ్ డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని బంగారి గడ్డ లో 29 వార్డు నుంచి 33 వార్డు ల వరకు పోరు బాటలో భాగంగా ఇంటింటి సర్వే నిర్వహించారు. ప్రతి ఇంటికి వాళ్ళ ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని హామీ ఇచ్చిందని కానీ అందులో ఒకటి రెండు మాత్రమే అమలు చేసి మిగతా వాటిని నిర్లక్ష్యం చేస్తుందన్నారు. పేదలకు వెంటనే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, స్థలమున్నవారికి ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సాయం చేయాలని, అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈనెల 24, 25, 26 తేదీలలో సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలు చేస్తున్నామని పేద ప్రజలు అధిక సంఖ్యలో హాజరై దీక్షలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం సీనియర్ నాయకురాలు గాదె పద్మ, పాదురీ గోవర్ధనా, బీబమ్మ, పథాని శ్రీను, సోమయ్య, నక్క లక్ష్మమ్మ, అనిల్, సాలమ్మ, దుర్గమ్మ, సరస్వతి, స్పందన తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి పదోతరగతి పరీక్షలు

నవతెలంగాణ -పెద్దవూర

నేటి నుంచి నిర్వహించినున్న పదో తరగతి పరీక్షలకు ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా మండల విద్యాశాఖ పటిష్ట ఏర్పాట్లు చేసిందని మండల విద్యాశాఖ అధికారి తరి రాము పేర్కొన్నారు.పెద్దవూర జెడ్పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాలలో ఇన్విజ్ లేటర్లకు, చీఫ్ సుసూపరింటెండెంట్లకు,డిపార్టుమెంట్ అధికారులకు నిర్వహించిన సమీక్ష సమావేశం లో మాట్లాడారు.మండలంలోనాలుగు పరీక్ష కేంద్రాలు, అందులో మండల కేద్రంలోజెడ్పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాలలో 240,శాంతి నికేతన్ ఉన్నత పాఠశాలలో141, నాగార్జున సాగర్ లోని జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాల హిల్కాలనీ117, సెంట్ జోసఫ్ హై స్కూల్ హిల్ కాలనీలో 200 మొత్తం 698 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు.ప్రతి ఎగ్జామ్స్ సెంటర్ కు ఓ చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ తో పాటు 20 మంది ఇన్విజ్ లేటర్లను ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. 9:30 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు జరిగే పరీక్షలకు విద్యార్థులు గంట ముందుగానే కేంద్రాల వద్దకు చేరుకోవాలని సూచించారు.

మిర్యాలగూడ: పదో తరగతి పరీక్షలు నేటి నుంచి ప్రారంభం కనున్నాయి. మిర్యాలగూడ మండలం, పట్టణంలో 12 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఎం ఈ ఓ లావూరి బాలు నాయక్ తెలిపారు. మండలంలో బాలురు1417 బాలికలు1320 మొత్తం 2737 విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు. దీనికి గాను 12 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామని, పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 12 మంది చీఫ్ సూపరింటెండెంట్ 12 మంది డిపార్మెంట్ ఆఫీసర్స్, 150 మంది ఇన్విజిలేటర్లను నియామించమన్నారు. ప్రతి సెంటర్ లో హెల్త్ డిపార్మెంట్, పోలీస్ డిపార్మెంట్ సేవలను ఉపయోగించుకుంటు న్నామన్నారు. విద్యార్థులకు మంచి నీటి వసతి, విద్యుత్ సౌకర్యం ఇబ్బంది లేకుండా కల్పించడం జరుగుతుందన్నారు. ఆన్లైన్ ద్వారా డౌన్లోడ్ చేసుకున్న హాల్ టికెట్ తో పరీక్షలకు హాజరు కావచ్చన్నారు. ఎగ్జామ్స్ సెంటర్లో సెల్ ఫోన్ పూర్తిగా నిషేధం అన్నారు. విద్యార్థులు పరీక్షలు మంచిగా రాసి మండలానికి గుర్తింపు తేవాలని కోరారు.

నకిరేకల్ : నేటి నుండి ప్రారంభమయ్యే పది పరీక్షలకు పూర్తి ఏర్పాట్లు చేసినట్లు నకిరేకల్ మండల విద్యాధికారి మేక నాగయ్య



తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నకిరేకల్ మండలం తో పాటు మున్సిపాలిటీ తో కలుపుకొని మొత్తం 747 మంది విద్యార్థులు పది పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు. నకిరేకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 150 మంది, బాలికల ఉన్నత పాఠశాలలో 140 మంది, గురుకుల పాఠశాలలో 240 మంది, ఏపీఎం జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రంలో 187 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. పరీక్షలు రాసే విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. గ్రామాల నుండి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు హాజరుకావాలని కోరారు ప్రతి విద్యార్థి జీవితంలో పది పరీక్షలు మొదటి మెట్టు లాంటివన్నారు. విద్యార్థులు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా పరీక్షలను ప్రశాంతంగా రాయాలని సూచించారు.

రాజీవ్ యువ వికాసాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు సెల్ఫ్ ఎంప్లాయ్మెంట్ స్కీం కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తుంది రాజీవ్ యువ వికాసం కింద అర్హులైన వారికి నాలుగు లక్షల రూపాయలు ఇవ్వనుంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన వారు ఈ స్కీం కోసం ఆన్లైన్ ద్వారా మార్చి 17 తారీకు నుండి ఏప్రిల్ 5 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. అర్హులైన వారికి 60శాతం నుంచి 80 శాతం సబ్సిడీ వర్తిస్తుంది అని మామిడాల గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ సంక్షేమ పథకాల సమావేశంలో సాంస్కృతిక సారథి సూర్యాపేట జిల్లా టీం లీడర్ పాలకుర్తి శ్రీకాంత్ సమావేశంలో మాట్లాడినారు. అదేవిధంగా వేసవికాలంలో ఎండ తీవ్రత పైన పరిసరాల పరిశుభ్రత పైన ప్రజలకు కళారూపాల ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం సభ్యులు ఈర్ల సైదులు, గడ్డం ఉదయ్, వెన్నెల నాగరాజు, మాగి శంకర్, పాక ఉపేందర్, మేడిపల్లి వేణు, మద్దిరాల మంజుల, సిరి పంగి రాధ. నెమ్మాది స్రవంతి, పోతరాజు శిరీష పాల్గొన్నారు.

శ్రీ శ్రీ స్కూలుకు రాష్ట్రస్థాయి ర్యాంకులు



నవ తెలంగాణ-కోదాడటౌన్

శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని ఎస్ఆర్ఎఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో జరిగిన మ్యాథ్స్, సైన్స్, ఇంగ్లీష్ ఒలంపియాడ్ పోటీ పరీక్షల్లో కోదాడ పట్టణానికి చెందిన శ్రీ స్కూల్ పాఠశాల విద్యార్థులు 20 మంది అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంకు డి నైనిక, నాలుగవ ర్యాంకు ఎండి అబ్దుల్ రెహమాన్, సిహెచ్ లిఖిల్ ప్రీతివ్ లు సాధించారు. జిల్లా స్థాయిలో జిల్లా మొదటి ర్యాంకు సాయి సూరజ్,రెండవ ర్యాంకు ఏ పూజ శ్రీ, మూడవ ర్యాంకు పి ఆశ్వాద్, ఎండి రిదా మెహన్ లు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర, జిల్లా స్థాయిలో ప్రథమ, ద్వితీయ ర్యాంకులు సాధించిన సందర్భంగా విద్యార్థులు రవీంద్ర భారతి లో అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఆదాయపు పన్ను కమిషనర్ జీవన్ లాల్ లావిడియా చేతుల మీదుగా అవార్డులను అందుకున్నారు.కాగా గురువారం పాఠశాల ఆవరణలో విద్యార్థులకు అవార్డులు రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ప్రిన్సిపాల్ టి. నరేష్, కరస్పాండెంట్. వేదాంతరావు, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

తెలంగాణలో మళ్లీ ఎగిరేది గులాబీ జెండానే

- మళ్లీ ముఖ్యమంత్రి అయ్యేది కేసీఆరే
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్
- ప్రశ్నించే గొంతును నొక్కేస్తున్నారు: ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి





నవతెలంగాణ-సూర్యాపేట

తెలంగాణలో మళ్లీ ఎగిరేది గులాబీ పార్టీ జెండానే అని.. మళ్లీ ముఖ్యమంత్రి అయ్యేది కేసీఆరేనని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ప్రకటించారు. ఏప్రిల్ 27న బీఆర్ఎస్ పార్టీ సిల్వర్‌జూబ్లీ వేడుకల సన్నాహాల్లో భాగంగా గురువారం సూర్యాపేటలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. 'భూమికి మూడడుగులు కూడా లేని వ్యక్తులు కేసీఆర్‌ను విమర్శిస్తున్నారని గ్రామ సింహాలు కూడా సింహం అనుకొని మొరుగుతున్నాయని కాంగ్రెస్ నాయకులపై విరుచుకుపడ్డారు. '15 నెలల్లో ప్రజలకు మన గురించి తెలిసిందని మనమే మళ్లీ అధికారంలోకి వచ్చేదని ఇది జనం నుంచి వస్తున్న మాట' అని పేర్కొన్నారు. తెలంగాణకు చారిత్రాత్మక అవసరం బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడమే నని తెలిపారు. కేసీఆరే లేకపోతే ప్రత్యేక రాష్ట్రమే లేదని కామెంట్ చేశారు. చావు అంచుల దాకా వెళ్లి తెలంగాణను సాధించి, దేశంలోనే రాష్ట్రాన్ని నెంబర్‌వన్‌గా నిలిపారని గుర్తు చేశారు. మాజీమంత్రి జగదీష్ రెడ్డి ఏమీ అనుకున్నా అసెంబ్లీ నుంచి అకారణంగా సస్పెండ్ చేశారని పేర్కొన్నారు. కాంగ్రెస్ వాళ్లు స్పీకర్‌ను కూడా అవమానించారని తెలిపారు. కేసీఆర్ కాళేశ్వరం నీళ్లు సూర్యపేట జిల్లాకు ఇచ్చారని పేర్కొన్నారు. మూడు మెడికల్ కాలేజీలు ఇచ్చారని తెలిపారు. యాదాద్రి ఆలయాన్ని కట్టారని గుర్తు చేశారు.కెసిఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిన ప్రజలు ఎందుకు ఓటేయలేదని ప్రతి నాయకుడు ఆలోచించాలని సూచించారు. తాను నల్లగొండ జిల్లాకు చెందిన ఓ రచయిత ను నల్లగొండ జిల్లాలో పార్టీ ఘోర ఓటమికి కారణం ఏంటని ప్రశ్నించగా ఆయన అసూయ, ద్వేశం, ఆశతోనే కేసీఆర్‌ను ఓడించారని చెప్పారని తెలిపారు.

ప్రశ్నించే గొంతును నొక్కేస్తున్నారు: జగదీశ్ రెడ్డి

ప్రశ్నించే గొంతుకను కాంగ్రెస్ ప్రభుత్వం నొక్కే ప్రయత్నం చేస్తుందని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ వ్యతిరేక చర్యలపై తిరగబడాల్సిన సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పార్టీ ఏమాత్రం బలహీన పడలేదని చెప్పారు. ప్రతిపక్ష పార్టీ నాయకులపై ఎన్ని కేసులు పెట్టినా ప్రభుత్వ పథకాల అమలు కోసం నిలదీస్తూనే ఉంటామని జగదీశ్ రెడ్డి స్పష్టం చేశారు. వరంగల్ లో జరిగే పార్టీ 25 సంవత్సరాల వేడుక కార్యక్రమానికి జిల్లా నుండి అధిక సంఖ్యలో కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగ యాదవ్, మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్, కంచర్ల భూపాల్ రెడ్డి, నల్లమోతు భాస్కరరావు, రామావత్ రవీంద్ర కుమార్, బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొన్నారు.

కేటీఆర్ కు ఘనస్వాగతం...

సూర్యాపేటలో 10 వేల బైక్‌లతో కేటీఆర్‌కు బీఆర్ఎస్ శ్రేణులు భారీ స్వాగతం పలికాయి. దీంతో సూర్యాపేట జిల్లా కేంద్రం గులాబీమయంగా మారిపోయింది. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జనగామ క్రాస్ రోడ్ వద్ద జిల్లా వ్యాప్తంగా చేరుకున్న బీఆర్ఎస్ శ్రేణులతో పాటు మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి ఆధ్వర్యంలో కేటీఆర్ కు ఘన స్వాగతం పలికారు. అనంతరం జనగామ క్రాస్ రోడ్ నుంచి ర్యాలీగా కొత్త బస్టాండ్, శంకర్ విలాస్ సెంటర్, పొట్టి శ్రీరాములు సెంటర్ కు కేటీఆర్ చేరుకున్నారు. ఈ కార్యక్రమానికి సూర్యాపేట నియోజకవర్గంతో పాటు చుట్టుపక్కల నియోజకవర్గం నుండి కూడా కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. కేటీఆర్‌కు జనం నిరాజనం పలికారు.మధ్య మధ్యలో జనం కేటీఆర్ తో సెల్ఫీలు దిగారు. కేటీఆర్‌కు పట్టణవాసులు అడుగడుగునా జననీరాజనం పలికారు. ప్రజలు, పార్టీ శ్రేణులు, అభిమానులకు కేటీఆర్ అభివాదం చేస్తూ సమావేశ ప్రాంగణానికి చేరుకున్నారు.

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు గంజి నారాయణ మృతి

- నివాళులర్పించిన సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి



నవతెలంగాణ-నూతనకల్

మండల పరిధిలోని తాళ్ల సింగారం గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు మండల కమిటీ సభ్యులు కామ్రేడ్ గంజి నారాయణ బుధవారం సాయంత్రం మృతి చెందాడు. గురువారం సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి మృతదేహంపై ఎర్ర జెండా కప్పి నివాళులర్పించారు. మృతుని కుటుంబానికి సంతాపం తెలిపి మాట్లాడారు. నారాయణ మృతి పార్టీకి తీరని లోటు అని అన్నారు. అనునిత్యం పార్టీ బలోపేతం కోసం కృషి చేశాడని గుర్తు చేశారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి, మండల కమిటీ సభ్యులు బత్తుల జనార్ధన్, అర్వపల్లి మండల నాయకులు ఎల్లంల అవిలయ్య, వజ్జా సైదులు, వంశిరెడ్డి పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం



- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు

నవతెలంగాణ-మోతె

ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపెల్లి సైదులు విమర్శించారు. గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు పార్టీ పిలుపులో భాగంగా కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి మాట్లాడారు. గ్రామాలలో స్థానిక ఎన్నికలు నిర్వహించకపోవడం వలన ఎక్కడ సమస్యలు అక్కడే పేరుకుపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. శ్రీరామ్ సాగర్ జలాల జాడలేక వెలది ఎకరాలు ఎండిపోయాయి అన్నారు. ఎండిపోయిన పొలాలకు ఎకరానికి రూ.30వేలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రాఘవాపురం నుండి సీత నగరం వరకు ఉషాన బాధనుండి బురకచర్ల మీదుగా సర్వారం గ్రామం వరకు రాఘవాపురం ఎక్స్ రోడ్డు నుండి సిరికొండ మీదుగా రావిపహడ్ గ్రామం వరకు డబుల్ రోడ్లు నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అసంపూర్తిగా ఉన్న అంగన్వాడి భవనాలు పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జూనియర్ అసిస్టెంట్ సుజిత్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కంపాటి శ్రీను, కే సత్యనారాయణ, బానోతు లచ్చిరాం, దోసపాటి శ్రీనివాస్, పిడమర్తి అశోక్, బూడిద లింగయ్య, ఎర్రబోయిన మల్సూరు, వెలుగు మధు, చేగువేరా స్వరాజ్యం, బానోతు వెంకన్న పాల్గొన్నారు.

స్వాతంత్ర్య ఉద్యమంలో సేవాదళ్ పాత్ర ఎనలేనిది

- కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్



నవ తెలంగాణ-సూర్యాపేట

స్వాతంత్ర్య ఉద్యమంలో సేవా దళ్ పాత్ర ఎనలేనిదని సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ అన్నారు. గురువారం స్థానిక కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన అఖిల భారత కాంగ్రెస్ సేవాదళ్ శతజయంతి ఉత్సవాలలో ఆయన మాట్లాడారు. స్వాతంత్ర్య పోరాటంలో బ్రిటిష్ పాలకుల నియంతృత్వ దమనకాండలకు వ్యతిరేకంగా సేవాదళ్ పోరాటం చేసిందని పేర్కొన్నారు. జిల్లాలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ ఆశీస్సులతో సేవాదళ్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి తనవంతు పాత్ర పోషిస్తుందని అన్నారు. అసెంబ్లీ లో సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి దళిత స్పీకర్ పట్ల అసభ్య పదజాలంతో దూషణ చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖండించాలని అన్నారు. కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు ఆలేటి మాణిక్యం, మహిళా అధ్యక్షురాలు శకుంతల రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పిసిసి అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు,పిసిసి అధికార ప్రతినిధి అన్నపర్తి జ్ఞాన సుందర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి రుద్రంగి రవి, మకట్ లాల్, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేములకొండ పద్మ,ప్రధాన కార్యదర్శి దివ్య, సేవాదళ్ నాయకులు ప్రమీలాదేవి, వెంకట్ రెడ్డి, జ్యోతి, కిరణ్మయి, ప్రసన్న, రేణుక, సేవాదళ్ నాయకులు పాల్గొన్నారు.

మంత్రి ఉత్తమ్ దంపతుల చిత్రపటాలకు పాలాభిషేకం



నవతెలంగాణ-కోదాడ టౌన్

కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ బిల్లు, ఎస్సీ వర్గీకరణ చేస్తూ అసెంబ్లీలో ఆమోదించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కోదాడ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. గురువారం కోదాడ పట్టణంలోని రాజీవ్ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఫ్లెక్సీలకు బీసీ నాయకులు, దళిత సంఘ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ పారా సీతయ్య, ఎర్నేని బాబు, పిసిసి ప్రచార కమిటీ స్టేట్ కోఆర్డినేటర్ కేఎల్ఎన్ ప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ, వైస్ చైర్మన్ బషీర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, చింతలపాటి శ్రీనివాసరావు, పాలూరి సత్యనారాయణ, ఆవు దొడ్డి ధన మూర్తి, చింతా బాబు, ఈదుల కృష్ణయ్య, పంది తిరపయ్య మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధి రాకుండా ముందస్తుగా సర్వే

నవతెలంగాణ-పెన్‌పహాడ్

నేషనల్ ప్రోగ్రాంలో భాగంగా గురువారం మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలో మార్చి చివరి వరకు ప్రజల దగ్గరకు వెళ్లి ఒక్కొక్కరి పరిశీలన చేపట్టినట్టు మండల వైద్య అధికారి డాక్టర్ స్రవంతి తెలిపారు. కుష్టు వ్యాధికి సంబంధించిన మచ్చలను గుర్తించి ప్రాథమిక దశలోనే అరికట్టడానికి ముందస్తుగా అవగాహన కల్పించినట్టు పేర్కొన్నారు. ఈ సర్వేలో సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొని సర్వే చేస్తారని తెలిపారు.

అర్హులైన గీత కార్మికులందరికీ సేఫ్టీమోకులు

నవతెలంగాణ-కోదాడటౌన్

జిల్లాలో అర్హులైన గీత కార్మికులందరికీ విడతల వారీగా సేఫ్టీమోకులు రాష్ట్ర మంత్రివర్యులు బారీ నీటిపారుదల మరియు పౌరసరపాల శాఖ మాత్యులు ఎన్ ఉత్తంకుమార్ రెడ్డి కోదాడ ఎమ్మెల్యే ఎన్ పద్మావతి రెడ్డిల సాయి సహకారంతో అందజేస్తామని కౌండిన్య గౌడ సంఘం జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు ప్రముఖ న్యాయవాది కేఎల్ఎన్ ప్రసాద్ అన్నారు. గురువారం 40 మంది గీత కార్మికులకు సేఫ్టీమోకులు అందజేసిన సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సేఫ్టీమోకులను అందజేసే కార్యక్రమం చేపట్టిందని ఈ మోకుల వలన ఎలాంటి ప్రమాదాలు జరగవని ప్రమాదాలను అరికట్టుటకు గీత కార్మికుల సేఫ్టీ కోసం ఈ మోకులను తయారు చేసినట్లు కేఎల్ఎన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అసిస్టెంట్ ఆఫీసర్ జ్యోతి మరియు సోమ గాని ఖాజా గౌడ్ నరసింహారెడ్డి పాపిరెడ్డి కా రింగుల నరేష్ గుండాల వెంకన్న సోమ గాని వీరస్వామి తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా గీత కార్మికులు కే ఎల్ ఎన్ ప్రసాద్ ను ఘనంగా సన్మానించారు.

ఉచిత పశువైద్య శిబిరం ప్రారంభం

నవతెలంగాణ-చిలుకూరు

పాడి రైతులు ఉచిత పశు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోదాడ మార్కెట్ కమిటీ అధ్యక్షులు వేపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు. గురువారం మండలంలోని నారాయణపురం గ్రామంలో పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాడి రైతులు ఉచిత పశు వైద్య శిబిరంలో ఉచిత పరీక్షలు ఉచిత మందులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పశువులను కాపాడుకోవాలన్నారు కోదాడలో గతంలో ప్రతి ఆదివారం పశువుల సంత నిర్వహించగా ప్రస్తుతం ఆదివారం గురువారం వారానికి రెండు రోజులు నిర్వహిస్తున్నామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కీత వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పి . హనుమంతరావు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బషీర్ కోదాడ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తమనబోయిన వీరబాబు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బహుమతులు పొందిన పెన్షనర్లకు సన్మానం

నవతెలంగాణ-హుజూర్ నగర్



కోదాడలో జరిగిన రాష్ట్రస్థాయి ప్రభుత్వ పెన్షనర్ల క్రీడలు, సాంస్కృతిక పోటీల్లో గెలుపొందిన హుజూర్నగర్ క్రీడాకారులకు స్థానిక ప్రభుత్వ పెన్షనర్ల కార్యాలయంలో గురువారం ఘన సన్మానం జరిగింది. రాష్ట్రస్థాయి బహుమతులు గెల్చుకున్న క్రీడాకారులు వజ్ర వెంకటరెడ్డి, ధర్మోరి వెంకటేశ్వర్లు, నందిగామ రత్నకుమార్, పారుపల్లి చంద్రశేఖర్ లను శాలువలు, మెమెంటోలతో సంఘ అధ్యక్షులు చెన్న సోమయ్య తదితరులు ఘనంగా సత్కరించారు. రాష్ట్రస్థాయిలో హుజూర్నగర్ కు క్రీడల్లో, సాంస్కృతిక పోటీల్లో మంచి పేరు తీసుకురావడం పట్ల ఆయన క్రీడాకారులను అభినందించారు. కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం నాయకులు కొప్పుల వీరారెడ్డి, దేవదానం ,వెంకటేశ్వరరావు, కెవిఎన్ మూర్తి, ఎం ఎస్ ఎన్ రాజు, ఎల్ సత్యనారాయణ, గురవయ్య, ఎన్ విద్యాసాగర్,తాటి ప్రభాకర్ రెడ్డి, ముక్కా మధుసూదన్, లక్ష్మయ్య, చంద్రయ్య, ఎల్ వెంకటేశ్వర్లు, రాధా దుర్గ, రామలక్ష్మి, పాపిరెడ్డి, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

పది పరీక్షలకు సర్వం సిద్ధం

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండల కేంద్రంలోని పదవ తరగతి పరీక్షలకు మూడు పరీక్ష కేంద్రాలలో సర్వం సిద్ధం చేశామని మండల విద్యాధికారి ఇట్టి మల్ల శాంతయ్య తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పరీక్ష పర్యవేక్షకులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు ఎంఈఓ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు 21-03-2025 నుండి04-04-2025 వరకు పరీక్షలు జరుగునని, మండల కేంద్రంలో మూడు పరీక్ష కేంద్రాలను నిర్వహిస్తున్నామని దానిలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 240 మంది విద్యార్థులు, మరియు ఫాతిమా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 198 విద్యార్థులు, కృష్ణవేణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 185 మంది మొత్తంగా 623 మంది విద్యార్థులు హాజరవుతున్నారని తెలిపారు. పరీక్షలు చాలా పకడ్బందీగా జరపాలని, అదేవిధంగా విద్యార్థులు పరీక్ష కేంద్రానికి ఒక గంట ముందు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సి ఎస్ డి ఓ లు దామెర శ్రీనివాస్, జి. శ్రవణ్ కుమార్, బత్తిని విష్ణుమూర్తి, బురహానుద్దీన్, ఎం.శ్రీనివాస్, డి.ఎల్లయ్య, ఇన్విజిలేటర్లు పాల్గొన్నారు.

చేవెళ్ల డిక్లరేషన్‌కు అనుగుణంగాలేని బడ్జెట్

- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి



నవతెలంగాణ-సూర్యాపేట

ఎస్సీ, ఎస్టీల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ చేవెళ్లలో చేసిన డిక్లరేషన్‌కు అనుగుణంగా రాష్ట్ర బడ్జెట్లో కేటాయింపులు సక్రమంగా లేవని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి విమర్శించారు. గురువారం స్థానిక ఎంవిఎన్ భవన్లో జరిగిన కేవీపీఎస్ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర శాసనసభలో ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన 3, 04,965 కోట్ల రూపాయలలో దళితుల సంక్షేమం కోసం కేటాయించిన బడ్జెట్ను కాగితాల్లో పెంచుతూ ఖర్చుల్లో తగ్గిస్తున్నారని మండిపడ్డారు.అంబేద్కర్ అభయహస్తానికి ఏటా 750 కోట్ల రూపాయల కేటాయిస్తామన్న వాగ్దానాన్ని ప్రభుత్వం నిలబెట్టుకోలేక పోయిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంబేద్కర్ అభయాస్తాన్ని అటకెక్కించిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో సుమారు 18 శాతం ఉన్న దళితులకు ప్రతి ఏటా బడ్జెట్లో అంకెలు పెంచుతూ ఖర్చులు మాత్రం తుంచుతున్నారని 2024-25 ఆర్థిక సంవత్సరంలో కేటాయించిన బడ్జెట్‌లో నూటికి 30శాతం కూడా ఖర్చు చేయలేదన్నారు. 2023-24 బడ్జెట్లో 13,617 కోట్ల రూపాయలు ఖర్చు చేయలేదని ఆర్థిక మంత్రి శాసనసభలో ప్రకటించడం విడ్డురంగా ఉందన్నారు. దళితుల ఆవాసాలు విద్యా, వైద్యం, రహదారులు త్రాగునీరు వంటి మౌలిక ప్రత్యక్ష ప్రయోజనాలపై దృష్టి సారించలేదని చెప్పారు. రాష్ట్రంలో 64 లక్షల జనాభా కలిగిన దళితులకు కనీస ప్రాథమిక అవసరాలు తీర్చే విధంగా బడ్జెట్ ను సవరించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ ఏబిసి గ్రూపులుగా విడగొట్టిన ప్రభుత్వం, పెరిగిన దళిత జనాభా దామాషా ప్రకారంగా రిజర్వేషన్లు పెంచలేదన్నారు. గత ఏడాది క్రిందట చేవెళ్ల డిక్లరేషన్ ప్రకటించిన ప్రభుత్వం ఏటా 750 కోట్ల రూపాయలు కేటాయిస్తామని 12 లక్షల రూపాయలు అంబేద్కర్ అభయహస్తం కింద కేటాయిస్తామన్న మాటకు ఈ బడ్జెట్ లో నయా పైస కేటాయించలేదన్నారు. సాంఘిక సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్ ఛార్జీల బకాయి పెండింగ్లో ఉండటం సరికాదన్నారు. హాస్టల్ లో అద్దె భవనాల చెల్లింపులో జాప్యం జరుగుతుందన్నారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం బాధితులకు నష్ట పరిహారం, కులాంతర వివాహాలు చేసుకున్న దంపతులకు ప్రోత్సాహకాలు ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్నాయన్నారు. రాష్ట్ర బడ్జెట్ ను సవరించి కేటాయింపులు సక్రమంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు మర్రి నాగేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు నందిగామ సైదులు, సుధాకర్ పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



- ఎస్ఐ ప్రవీణ్ కుమార్

నవతెలంగాణ-మునగాల

సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా వుండాలని మునగాల ఎస్ఐ బి.ప్రవీణ్ కుమార్ తెలిపారు. గురువారం ట్రినిటీ హైస్కూల్లో పదవతరగతి విద్యార్థులకు ప్యాడ్‌లు, పెన్నులు జామెంట్రీ బాక్సులు పంపిణీ చేసి మాట్లాడారు. విద్యార్థులు సెల్ ఫోన్‌లకు దూరంగా వుండాలని సూచించారు. అవసరమైన మేరకే ఫోన్లను వినియోగించు కోవాలని తెలిపారు. అతిగా ఫోన్ వాడటం వలన సైబర్ నేరా లకు గురికావల్సి వస్తుందని గుర్తు చేశారు.ఎవరైనా అత్యవసమైతే 100 లేక 1930 నెంబర్లకు ఫోన్ చేయాలని చెప్పారు. సూర్యాపేట చార్లెట్ చారి టబుల్ పౌండేషన్ వ్యవస్థాపకులు జాటోతు డేవిడ్ రాజు మాట్లాడుతూ సెల్ ఫోన్ కంటే పుస్తకము భవిషత్‌ను తీర్చి దిద్దుతుందని తెలిపారు. జాతీయ మానవ హక్కుల సమైఖ్య మీడియా ప్రతినిధి దుర్గం ప్రభాకర్ చారిటబుల్ జనరల్ సెక్రటరీ జాటోత్ శేఖర్ మాట్లాడుతూ చదువును కష్టంగా కాకుండా ఇష్టంగా చదవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ కల్లు శ్రీనివాసరెడ్డి, పాఠశాల అధినేత శ్రీమతి జానకీ వనజ, ప్రిన్సిపాల్ ముల్లంగి జాకబ్ రాజు,పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్థిక గణాంకాలే మానవాభివృద్ధి కాదు

- తెలంగాణ జనసమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్



నవ తెలంగాణ-సూర్యాపేట

మానవ అభివృద్ధి అంటే ఆర్థిక గణాంకాలే కాదని మనిషి సంతోషకర జీవితాన్ని పరిగణనలోకి తీసుకోవాలని తెలంగాణ జనసమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్ అన్నారు. భూటాన్ రాజదాని థింపు నగరంలో అంతర్జాతీయ ఇంటర్నేషనల్ హ్యాపీనెస్ డే సందర్భంగా గురువారం జరిగిన మానవాభివృద్ధి హ్యాపీనెస్ ఇండెక్స్ అనే అంశంపై నిర్వహించిన అంత్జాతీయ సెమీనార్‌లో ఆయన మాట్లాడారు. వివిధ దేశాలు తమ దేశ అభివృద్ధి కొలమాణాలలో గాని ఐక్యరాజ్యసమితి చేసే కొలమానాలలో గాని మానవ అభివృద్ధి సూచికల్లో ఆర్థిక అంశాలనే కాకుండా మనిషి సంతోషస్థాయి సూచికలు హ్యాపీ నెస్ ఇండెక్స్ కూడా పరిగణనలోకి తీసుకోవాలన్నారు. దశాబ్దాల పాటు ఐక్యరాజ్యసమితిలో కొట్లాడి ఐక్యరాజ్యసమితిలో ఆమోదింపజేసిన ఘనత భూటాన్ దేశానికి దక్కుతుందన్నారు.మానవ అభివృద్ధి కొలమానములో హ్యాపీనెస్ ఇండెక్స్ కూడా చేర్చాలనే ప్రతిపాదనను అంగీకరించి అంతర్జాతీయ హ్యాపీనెస్డేను జరపటానికి అంగీకరించి మార్చి 20 తేదీని ఇంటర్నేషనల్ హ్యాపీనెస్‌డేగా ప్రకటించడం జరిగిందని పేర్కొన్నారు. గౌతమ బుద్ధుని బోధనలు ఆదర్శంగా మానవతా విలువలు ఆదర్శంగావున్న భూటాన్‌లో ఈ చర్చ జరగడం ఎంతో చారిత్రాత్మకంగా భావిస్తున్నాం అన్నారు. గౌతమ జీవన పోరులో ప్రపంచీకరణ వస్తూ వ్యామోహ మార్కెటికరణ వెంట పరుగెడుతున్నారని తెలిపారు. ఈ క్రమంలో మనిషి సంతోషాన్ని కోల్పోతున్నారని అన్నారు. సెమినార్ ను భూటాన్ నోర్బులింగ్ యునివర్సిటీ, బుద్ధిస్ట్ సొసైటీ లు సంయుక్తంగా నిర్వహించిన ఈ సెమీనార్ లోఇంటర్నేషనల్ హ్యాపీనెస్డేలో కీనోట్ ను ప్రొఫెసర్ సుఖ్ దేవ్ తోరాట్ ప్రవేశ పెట్టగా నోర్బు లింగ్ యూనివర్శిటీ చైర్మన్ కుంజాంగ్ డ్రుక్ప, బుద్ధిష్ట్ టూర్ ఆపరేటర్స్అసోసియేషన్ అంజర్జాతీయ సమన్వయ కర్త మల్లెపల్లి లక్ష్మయ్య, బుద్దిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు చంద్రబోజీ పాటిల్, పరంధాములు ,బసు,మనిడ్యూక్ ,తెలంగాణ ఉన్నత విద్యామండలి మాజీ చైర్మన్ ప్రో లింబాద్రి,కనకరాజు ,సంజీవ్ కొరివి వినయ్ కుమార్, కబిత వివిధ దేశాల ప్రతినిధులు పాల్గొని మాట్లాడారు.

చలి వేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-మునగాల

చలి వేంద్రాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ రమేష్ దీన్‌దయాళ్ అన్నారు. గురువారం మాధవరంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వేసవి కాలంలో బాటసారులకు ప్రయాణికుల ఈ మంచినీటి చలివేంద్రం ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. మంచినీటిని వేస్టు చేయకుండా వాడుకోవాలన్నారు. చలి వేంద్రాన్ని ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీ కార్యదర్శిని అభినందించారు.

కళలలను కండ్లకు కట్టినట్టుగా చూపించేదే ఆర్ట్

- రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ ఊర రామ్మూర్తి



నవ తెలంగాణ-సూర్యాపేట

తెలియని విషయాలను మన కండ్లకు కనిపించేటట్టుగా చూపించేదే ఆర్ట్ అని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, ఉంద్రుగొండ గిరిదుర్గం డెవలప్మెంట్ చైర్మన్ డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్‌అన్నారు. గురువారం స్థానిక పాత మున్సిపల్ ఆఫీసు రోడ్ లో ఏర్పాటు చేసిన ఆనంద్ ఆర్ట్ ప్రదర్శనను ఆయన ప్రారంభించి మాట్లాడారు. అంతరించిపోతున్న కళలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని పేర్కొన్నారు. ఆర్టిస్టులను అంతర్జాతీయ స్థాయిలో తీసుకుపోవడానికి ప్రముఖ ఆర్టిస్ట్ శీరంశెట్టి ఆనంద్ శ్రమ ఎంతో అభిమానించదగ్గ విషయమని అన్నారు. ఒకప్పుడు బుద్ధుడి జీవన సరళిని ఆర్ట్ ద్వార ప్రజలకు అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. మనకున్న 64 కళలల్లో బహుశా తొమ్మిదవ కళ కావొచ్చు అని సీనియర్ పాత్రికేయులు దేగల జనార్దన్ తెలిపారు. దిన పత్రికల్లో వచ్చిన కొన్ని ఆర్ట్ కళలు ప్రజలను ఎంతో చైతన్య వంతం చేశాయాయని గుర్తు చేశారు. అందుకే దేశం లో ఏ ఒక్క పార్టీ లేకున్న ఏమి కాదని,పత్రికలు తప్పని సరి అని తెలిపారు. గతంలో కళలను రాజులు కాపాడే వారని కానీ ఇప్పుడు రాజులు లేరు రాజ్యాలు లేవని ఈ కళలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి మహమ్మద్ అమిద్ ఖాన్, జర్నలిస్ట్ బంటు కృష్ణ, జూనియర్ ఘంటసాల వెంకటేశ్వర రావు,జ్యోతి కరుణాకర్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు



నవతెలంగాణ-కోదాడటౌన్

నీటిపారుదల శాఖ మంత్రివర్యులు ఎస్సీ వర్గీకరణ చైర్మెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డిని ఎస్సీ ఎబిసి వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ఆమోదం అయినందున ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ జిల్లాల అధ్యక్షులు చింత బాబు మాదిగ మర్యాదపూర్వకంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

ఆదర్శ వివాహాలను డీవైఎఫ్ఐ ఆదరిస్తుంది

నవతెలంగాణ-భువనగిరి



ఆదర్శవంతంగా చేసుకునే ప్రేమ, కులాంతర, మతాంతర వివాహాలను డీవైఎఫ్ఐ స్వాగతిస్తుందని ఆ సంఘం జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ అన్నారు. బుధవారం స్థానిక సుందరయ్యభవనంలో ప్రేమ వివాహం చేసుకున్న సీపీఐ(ఎం) అడ్డగూడూరు మండల కార్యదర్శి బుర్రుఅనిల్ నిఖిత దంపతులను సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ అనేకమంది కుల దురహంకార, మతం ఆర్థికపరమైన అంశాల పట్ల ప్రేమ వివాహాలు చేసుకోక భయపడి నిండు జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కుటుంబపెద్దలను, సభ్యులను ఒప్పించే ప్రయత్నం చేస్తూనే వివాహాలు చేసుకోవాలన్నారు.ప్రేమ వివాహాలు చేసుకునేవారికి తమ సంఘం అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం, దయ్యాల మల్లేష్ పాల్గొన్నారు.

డ్రెయినేజీని ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-తుర్కపల్లి



తుర్కపల్లి మండల కేంద్రంలో గురువారం సీపీఐ (ఎం) పోరుబాట కార్యక్రమంలో భాగంగా ఏడవ వార్డులోని ఎస్సీ కాలనీ, బీసీ కాలనీలలో సీసీరోడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ మాట్లాడుతూ మండలకేంద్రంలో చాలా చోట్ల సీసీరోడ్లు వేసి డ్రయినేజీ వ్యవస్థను ఏర్పాటు చేయకుండా పాలకులు, ప్రభుత్వ యంత్రాంగం కాలయాపన చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఏడవ వార్డులోని ఎస్సీ కాలనీలో సీసీరోడ్లు వేసి 20 ఏండ్లవుతున్నా ఇప్పటివరకు డ్రయినేజీ వ్యవస్థ ఏర్పాటు చేయకపోవడం అనేది ప్రభుత్వాల వైఫల్యాలకు నిదర్శనమన్నారు.సీసీ రోడ్ల వెంబడి నీరు ఇండ్లలోకి వచ్చి చేరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కొక్కొండ లింగయ్య గడ్డమీది నరసింహ,తూటి వెంకటేశం, బిచ్చుల సంతోష్,కోట లక్ష్మయ్య, బర్ల కృష్ణ, కోటప్రభాకర్, కాలనీవాసులు ఒగ్గు వెంకటేష్, కోట కనకరాజు, మంజుల, పోచమ్మ, బాలమణి, మధు, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఉన్నతవిద్యకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోనే ఉత్తమం

నవతెలంగాణ-రామన్నపేట

ఉన్నత విద్యకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎంతో ఉత్తమమని, పరీక్షలు పూర్తి చేసుకున్న ఇంటర్ విద్యార్థులు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు తీసుకోవాలని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు విద్యార్థులకు సూచించారు. గురువారం డిగ్రీ కళాశాల అధ్యాపకులు స్థానిక జూనియర్ కళాశాల వద్ద ఇంటర్ విద్యార్థులను కలుసుకొని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అనుభవజ్ఞులైన సీనియర్ అధ్యాపకులతో పాటు ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ కూడా అందుబాటులో ఉన్నాయన్నారు.విద్యార్థుల సృజనకు మరింత పదును పెట్టే అనేక విద్యా సంబంధమైన కార్యక్రమాలను, కార్యశాలలను, సదస్సులను కళాశాలలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరాలని కోరుతూ కరపత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో డి.కిషన్, డాక్టర్ పి.బ్రహ్మం, ఎన్‌సీసీ అధికారి డాక్టర్ రాచమళ్ళ శ్రీను, టి శ్రీనివాస్, అమర్ తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మీ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-వలిగొండ

మండలకేంద్రంలోని రైతు వేదికలో 73 మందికి కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంమన్నారు. త్వరలో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోసే కార్యక్రమం మొదల వుతుందన్నారు.అర్హత గల వారందరికీ రేషన్ కార్డులు అందజేస్తామన్నారు.మూసీ ప్రక్షాళన కూడా త్వరితగతిన ప్రభుత్వం చేపడుతుందన్నారు .నియోజకవర్గంలో రోడ్లు పూర్తి పూర్తి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీఓ జితేందర్‌రెడ్డి, మార్కెట్ చైర్మెన్ భీమ్లానాయక్ ,మత్స్యగిరి గుట్ట చైర్మెన్ నరేష్‌రెడ్డి, మాజీ ఎంపీపీ నూతి రమేష్,మాజీ ఎంపీటీసీ నాగేశ్వరరావు, నాయకులు కంకల కిష్టయ్య, బత్తిని సహదేవ్, కొండూరు భాస్కర్, కాసుల వెంకన్న, సాయి తదితరులు పాల్గొన్నారు.



రోడ్ల సమస్యలను పరిష్కరించాలని..

26న జరిగే పాదయాత్రను జయప్రదం చేయండి

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

అధ్వానంగా ఉన్న రోడ్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు,గూడూరు బుచ్చిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో గురువారం పిల్లాయిపల్లి నుండి పెద్దగూడెం. జూలూరు వరకు అధ్వానంగా గుంతలమయంగా ఉన్న రోడ్లను సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లాయిపల్లి గ్రామం నుండి పెద్దగూడెం నుండి జూలూరు వరకు వెళ్లే రోడ్డు మొత్తం గుంతల మయంగా మారి చాలా ప్రమాదకరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో రోడ్డు పనులను ప్రారంభించాలని చెప్పి యువకులు జూలూరు గ్రామంలో పెద్ద ఎత్తున రాస్తారోకో చేయడం వల్ల తాత్కాలికంగా పనులు ప్రారంభిస్తూ గత ప్రభుత్వం హడావిడి చేస్తూ పనులను ప్రారంభించి గాలికి వదిలేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాలు వచ్చినప్పుడు వరి చేనులోని నీళ్ల మొత్తం రోడ్డు మీదకు వచ్చి చెరువులను తలపిస్తున్న రోడ్లు ప్రమాదకరంగా ఉన్నాయని ఇప్పటికే అనేకమంది ప్రయాణికులు గుంతల మయమైన రోడ్డులో కిందపడి గాయాలైనాయని అయినా స్థానిక ప్రజాప్రతినిధులు ఏమాత్రం పట్టించుకోకుండా ఎన్నికల సమయంలో మాత్రమే హడావిడిగా రోడ్డు పనులను ప్రారంభిస్తున్నట్టు చేసి ఎన్నికలు అయిపోయిన తర్వాతే పట్టించుకునే స్థితిలో ప్రజా ప్రతినిధుల పాలన సాగిపోయిందని అన్నారు వెంటనే పిలాయిపల్లి గ్రామం నుండి పెద్దగూడెం మీదుగా రోడ్డుమాత్తలను చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. రోడ్ల నిర్మాణాలను పూర్తిచేయాలని ఈనెల 26వ తేదీన పెదరావులపల్లి గ్రామం నుండి పోచంపల్లి మండల కేంద్రం వరకు పాదయాత్ర నిర్వహించి ఎమ్మార్వో కార్యాలయం వరకు పాదయాత్ర సాగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శి పత్తి భిక్షపతి, నాయకులు భిక్షపతి, కాగు నర్సింహ,పైళ్ల మల్లారెడ్డి, గంగారెడ్డి రమేశ్, విక్రమ్, గాలయ్య, భరత్, బాలయ్య, ఒంటెద్దు బాలయ్య తదితరులు పాల్గొన్నారు.



మల్లేశ్ చిత్రపటానికి ఎమ్మెల్యే నివాళులు

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండలంలోని నిదాన్‌పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కొండ మల్లేష్ ఇటీవల గుండె పోటుతో మృతి చెందారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం గ్రామంలోని ఆయన స్వగృహంలో నిర్వహించిన దశదినకర్మ కార్యక్రమానికి హాజరై మల్లేష్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ గుత్తా నరసింహారెడ్డి, జిల్లా నాయకులు జినుకల ప్రభాకర్, జెల్ల వెంకటేష్, సల్లసత్య ప్రకాష్, కోటసుధాకర్, కొమ్ము శేఖర్, లెంకల ప్రవీణ్, మొగులయ్య, తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్‌లో కేటీఆర్‌కు ఘనస్వాగతం

నవతెలంగాణ-చౌటుప్పల్

బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు సూర్యాపేట జిల్లాలో ముఖ్య కార్యకర్తల సమావేశానికి గురువారం వెళ్తున్న సందర్భంగా ఆయనకు చౌటుప్పల్ పట్టణకేంద్రంలో మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి, సింగిల్‌విండో చైర్మెన్ చింతల దామోదర్‌రెడ్డి, మండల అధ్యక్షులు గిరికటి నిరంజన్‌గౌడ్, మాజీ జెడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి, నాయకులు బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, కర్నాటి వెంకటేశం, ఢిల్లీ మాధవరెడ్డి, కొత్త పర్వతాలు, ముప్పిడి శ్రీనివాస్‌గౌడ్, చిన్నం బాలరాజు, గుండెబోయిన వెంకటేష్, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, ఉడుగు మల్లేశ్‌గౌడ్, మునుకుంట్ల నర్సింహాగౌడ్, తొర్పునూరి నర్సింహాగౌడ్, బొమ్మిరెడ్డి వెంకట్‌రెడ్డి, సుర్కంటి రాంరెడ్డి, ఎమ్‌డి.అత్తార్‌పాషా పాల్గొన్నారు.



విద్యార్థులకు పరీక్షాప్యాడ్లు, పెన్నులు పంపిణీ

నవతెలంగాణ-అడ్డగూడూరు

చౌళ్ళరామారం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 51 మంది విద్యార్థులకు పరీక్షాప్యాడ్లు , పెన్నులను గ్రామ మాజీ సర్పంచ్, రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా డైరెక్టర్ కొమ్మిడి శకుంతల ప్రభాకర్‌రెడ్డి పంపిణీ చేశారు. పదో తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు మొదటి బహుమతిగా రూ.3016,రెండవ బహుమతిగా రూ.2016, మూడో బహుమతిగా రూ.1016 అందిస్తానని తెలిపారు.అనంతరం వారికి విద్యార్థులు,ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దర్శనాల అంజయ్య, గ్రామస్తులు తోట నర్సిరెడ్డి, తలపాక శేఖర్, మందుల కిరణ్, తలపాక మహేష్, తోట నవీన్‌కుమార్, కమ్మంపాటి నరేందర్‌గౌడ్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా,కార్మిక పోరాటాల సారథి తిరందాసు గోపి

- బడ్జెట్ అంకెల గారడీగా రాష్ట్ర బడ్జెట్
- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు

నవతెలంగాణ-భువనగిరి



వలిగొండలో..

కార్మిక నాయకుడు తిరందాసు గోపి యాదాద్రి భువనగిరి జిల్లా కార్మిక నేతగా, సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యునిగా అనేక సేవలు ప్రజా ఉద్యమాలు చేశారని, కార్మిక ప్రజా పోరాటాల సారథి తిరందాసు గోపి అని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. బుధవారం స్థానిక సుందరయ్య భవనంలో గోపి ఎనిమిదవ వర్ధంతి సభ నిర్వహించారు.గోపి చిత్రపటానికి చెరుపల్లి పూలమాలలేసి నివాళులర్పించి మాట్లాడారు. ప్రతి విషయాన్ని అధ్యయనం చేసి ప్రజలకు అర్థమయ్యే భాషలో మాట్లాడే వ్యక్తులలో తిరందాసు గోపి ఒకరని పేర్కొన్నారు.స్థానిక సమస్యలతో పాటు జిల్లా,రాష్ట్ర,జాతీయ, అంతర్జాతీయ విషయాలపై పూర్తి అవగాహన కలిగిన వ్యక్తి అని కొడియాడారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కార్మిక సంఘం నాయకునిగా, అనేక సేవలు చేశారని, నిరంతరం ప్రజా ఉద్యమాల పట్ల ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేసే పోరాటాల అధ్యయనం కోసం గోపి కృషి చేసేవాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీసభ్యులు భూపాల్, కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, జెల్లెల పెంటయ్య బూరుగు కృష్ణారెడ్డి, గుంటోజు శ్రీనివాసాచారి సీనియర్ నాయకులు సంగు నరేందర్, గద్దె నర్సింహ, జిల్లా కమిటీ సభ్యులు సిర్పంగి స్వామి, దయ్యాల నరసింహ, బొల్లు యాదగిరి, ఎండి పాష, గుండు వెంకటనర్సు, మద్దేపూరం రాజు, బోలగాని జయరాములు, అవ్వారు రామేశ్వరి, రాచకొండ రాములమ్మ, ఎంఎ ఇక్బాల్, వనం ఉపేందర్, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, గడ్డం వెంకటేష్, రాగీరు కిష్టయ్య, కోట రామచంద్రారెడ్డి, గోశిక కరుణాకర్ , పైళ్ళ గణపతిరెడ్డి, మండల కార్యదర్శులు గాడి శ్రీనివాస్, బబ్బూరి పోషెట్టి, దూపటి వెంకటేష్, పల్లెర్ల అంజయ్య, పోతరాజు జహంగీర్, ర్యకాల శ్రీశైలం, పొతరబోయిన సత్యనారాయణ, బుర్రా అనిల్ ప్రజాసంఘాల నాయకులు ఈర్లపల్లి ముత్యాలు, గంటెపాక శివ, లావుడియ రాజు, వడ్డెబోయిన వెంకటేష్ , మంచాల మధు, కొండమడుగు నాగమణి పాల్గొన్నారు.

కార్మిక వర్గ పోరాటాలను ఉధృతం చేయడం ద్వారానే గోపికి నిజమైన నివాళి

సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్

ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గ పోరాటాలను ఉధృతం చేయడం ద్వారానే తిరందాసు గోపికి నిజమైన శ్రద్ధాంజలి అని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ అన్నారు.గురువారం సీఐటీయూ మాజీ జిల్లా కార్యదర్శి రందాసు గోపి 8వ వర్ధంతి సందర్భంగా స్థానిక సీఐటీయూ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు దాసరి పాండు అధ్యక్షతన 'ప్రభుత్వ విధానాలు -కార్మిక వర్గంపై ప్రభావం' అనే అంశంపై సెమినార్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికోద్యమ నాయకుడిగా అనేక పోరాటాలు నిర్వహించిన గోపి నిరంతరం ప్రభుత్వ విధాలను ప్రశ్నించేవాడని గుర్తుచేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రూ. 3004965 కోట్ల బడ్జెట్‌లో కార్మిక శాఖకు కేటాయించిందని.. కేవలం రూ.900 కోట్లు మాత్రమేనని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న కోటి యాభై లక్షల కార్మికులకు ఏవిధంగా ఉపయోగపడదని విమర్శించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకువచ్చిందన్నారు. ఈ లేబర్ కోడ్ లు ఏప్రిల్ 01 నుండి అమలులోకి వస్తున్నాయని, దీని వల్ల కార్మిక వర్గం తీవ్రంగా నష్టపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా కార్మిక వర్గం పోరాడి 08 గంటల పని విధానం సాధించుకుంటే మోడీ తెచ్చే లేబర్ కోడ్‌ల వల్ల పరిశ్రమల యాజమాన్యాలు 12 గంటలకు పైగా కార్మికులతో శ్రమదోపిడి చేసుకునే వెసులుబాటు యాజమాన్యాలకు కల్పించిందని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వం ఫిబ్రవరిలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కూడా కార్మికుల సంక్షేమం గురించి ప్రస్తావించలేదని విమర్శించారు.సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ మాట్లాడుతూ నిత్యం దేశ భక్తి గురించి మాట్లాడే మోడీ అధికారంలోకి రాక ముందు దేశం అప్పు రూ.55 లక్షల కోట్లు అయితే మోదీ అనంతరం మన దేశం అప్పు రూ.181 లక్షల కోట్లకు చేరుకుందన్నారు.దేశాన్ని అప్పుల పాలుచేశాడని దేశ బడ్జెట్ లో 25శాతం బడ్జెట్ కేవలం వడ్డీలుచెల్లించడానికి సరిపోతుందని తెలియజేశారు.తిరందాసు గోపి కార్మిక హక్కుల కోసం పనిచేశాడని తను మన మధ్యలేకపోయిన తను నమ్మిన పోరాటమార్గంలో కార్మికులు నడవాలన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్, సంగు నరేందర్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం, జిల్లా ఉపాధ్యక్షులు యండి పాషా, గొరిగే సోములు, జిల్లా సహాయ కార్యదర్శి గడ్డం ఈశ్వర్, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు పైళ్ల గణపతిరెడ్డి ,పొట్ట యాదమ్మ, బందెల భిక్షం,బత్తుల దాసు, కసగోని లలిత, మొరిగాడి రమేష్, గాడిశ్రీను,మంచాల మధు, పుప్పాల గణేష్ , పోతరాజ్ జహంగీర్ , నాయకులు సంతోష, పుష్ప, శ్రీధర్, మీసాల రవి, అలివేలు పాల్గొన్నారు.



భువనగిరిలో..

క్రమశిక్షణకు మారుపేరు తిరందాసు గోపన్న

తుర్కపల్లి : క్రమశిక్షణకు మారుపేరు తిరందాసు గోపి అని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు పోతరాజు జహంగీర్ అన్నారు. తుర్కపల్లి మండలకేంద్రంలోని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో గురువారల్ గోపి ఎనిమిదవ వర్ధంతి సందర్భంగా పూలమాలలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాటాల్డఉతూ నిరంతరం కార్మికుల పక్షాన పోరాడుతూ కార్మిక వర్గ ప్రయోజనాల కోసం పోరాడిన బహుముఖ ప్రజ్ఞాశీలని కొనియాడారు..ఈ కార్యక్రమంలో గీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొక్కొండ లింగయ్య సిఐటియు మండల కన్వీనర్ తూటి వెంకటేశం గడ్డమీది నరసింహ రాములు పుట్ట కృష్ణ కోట దాసు తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ: మండలకేంద్రంలో సీఐటీయూ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి తిరందాసు గోపి ఎనిమిదవ వర్ధంతి సభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి తుర్కపల్లి సురేందర్ మాట్లాడుతూ ఇదే తేదీ రోజున ఎనిమిది సంవత్సరాల కింద రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద రోడ్డు ప్రమాదంలో గోపి మృతి చెందారన్నారు.ఈరోజు కార్మిక లోకానికి ఒక దురదృష్టకర రోజని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు రాధారపు మల్లేశం, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు, సింగారపు వెంకటేశం, గ్రామపంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు కొండే నరసింహ, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడవల్లి ఎల్లమయ్య మల్గ బీరప్ప,ఇక్కుర్తి స్వామి,కందుల. లింగస్వామి, వెంకటేష్, సత్తయ్య,పుష్ప, తదితరులు పాల్గొన్నారు.

2రైటప్: గోపి చిత్రపటానికి పూలమాల వేస్తున్న దృశ్యం

చౌటుప్పల్: తిరందాసు గోపి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎమ్‌డి.పాషా తెలిపారు. మున్సిపల్ కేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో గోపి 8వ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల, మున్సిపల్ కార్యదర్శులు గంగదేవి సైదులు, గోశిక కరుణాకర్, నాయకులు బండారు నర్సింహా, బత్తుల దాసు, బొడ్డు అంజిరెడ్డి, బోయ యాదయ్య, భావండ్లపల్లి స్వామి, బాతరాజు దశరథ, తొర్పునూరి మల్లేశ్ పాల్గొన్నారు.

ఉపాధి కూలీల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఉపాధికూలీల కార్మికుల సమస్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌల్ అన్నారు.ఆలేరు మండలం గుండ్లగూడెం గ్రామంలో గురువారం గ్రామీణ ఉపాధి పని చేస్తున్న కార్మికులతో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌల్ పనిచేస్తూ వారిని సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ పనులకు కేంద్ర ప్రభుత్వం డబ్బులు తగ్గించి ఇబ్బంది చేస్తూ ఒక వ్యక్తికి వంద రోజులు పని కల్పిస్తున్నారన్నారు. కుటుంబానికి 200 రోజుల పని కల్పించాలని, పని ప్రదేశంలో మంచినీరు, మజ్జిగ ప్యాకెట్లు,ఫస్ట్ ఎయిడ్ ఏర్పాటు చేయాలని కోరారు. ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హనుమంతరావుకు, పీడీ నాగిరెడ్డికి విజ్ఞప్తి చేశారు.పనిని సమయాన్ని తగ్గించి, ఉదయము పని జరిగేటట్టు చూడాలని కోరారు. రాజపేట, చౌటుప్పల్ లోను ఇద్దరు మహిళలు వడదెబ్బతో చనిపోవడం జరిగిందని గుర్తు చేశారు. రోజుకు 600 రూపాయలు ఇవ్వాలని, సంవత్సరం రెండు వందల రోజులు పని కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మిట్ట శంకరయ్య,కోల సద్వంతం, మిట్ట నరసయ్య, భిక్షపతి,వీరసరుపు భాగ్య, వీరసరపు జయమ్మ, తీరగాని పుష్పమ్మ, రాజు, జయమ్మఎలగందుల చక్రపాణి పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి

నవతెలంగాణ-బీబీనగర్

ఇంటి పన్ను చెల్లిస్తున్నా.. అట్టి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయని గ్రామపంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి డిమాండ్ చేశారు.ఈ మేరకు కలెక్టర్‌కు, పంచాయతీరాజ్ కమిషనర్‌కు జీ మెయిల్ ద్వారా ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. ఈసందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ గత ఆరు మాసాల నుండి సీపీఐ(ఎం) నాయకత్వం గ్రామపంచాయతీ కార్యదర్శి నుండి జిల్లా పంచాయతీ అధికారి వరకు ఎన్నిసార్లు తిరిగి మాట్లాడిన బీబీనగర్‌లోని ఇందిరమ్మ కాలనీ, లెప్రసీ కాలనీ ,రంగాపురం , బీబీనగర్ పట్టణంలో సొంత ఇల్లు నిర్మాణం చేసుకొని ఆస్తి పన్ను చెల్లిస్తున్నప్పటికీ వారి వివరాలను రివిజన్ రికార్డులను ఆఫ్‌లైన్‌లో నమోదు చేస్తున్నారే తప్ప ఆన్‌లైన్‌లో నమోదు చేయట్లేదన్నారు.ఈవిషయంపై గతంలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ప్రజలతో కలిసి ధర్నా నిర్వహించినప్పటికీ అధికారులు స్పందిస్తలేరని విమర్శించారు.దీనిపై కలెక్టర్,పంచాయతీరాజ్ కమిషనర్లు వెంటనే స్పందించి ఇంటి సమస్యను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, ఆకుల రమేష్ పాల్గొన్నారు.

10 తరగతి విద్యార్థులకు చేయూత

నవతెలంగాణ-మోటకొండూరు

10 వ తరగతి విద్యార్థులు మోటకొండూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేటి నుండి పరీక్షలు రాయబోయే విద్యార్థుల ప్రయాణానికి అయ్యే ఖర్చుల కోసం 2000 రూపాయలను ముత్తిరెడ్డి గూడెం మాజీ సర్పంచ్ ఆడేపు విజయ విరాళంగా ప్రధానోపాధ్యాయునికి అందజేశారు. అనంతరం విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో మాజీ సర్పంచ్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అన్నెబోయిన నాగయ్య, బీరప్ప తదితరులు పాల్గొన్నారు.



వచ్చేనెల 8 నుండి సప్త జ్యోతిర్లింగల సందర్శన యాత్ర

- ఐఆర్‌సీటీసీ మార్కెటింగ్ ఇన్‌చార్జి ఓర్సు నరేష్‌బాబు

నవతెలంగాణ-రామన్నపేట





భారత దక్షిణ మధ్య రైల్వే ఆధ్వర్యంలో ఐఆర్సిటీసీ సప్త జ్యోతిర్లింగ సందర్శన యాత్ర ఈనెల ఏప్రిల్ 8 నుండి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి ప్రారంభమవుతుందని ఐఆర్‌సీటీసీ మార్కెటింగ్ ఇన్‌చార్జి నరేష్ బాబు ఓర్సు తెలిపారు. గురువారం స్థానిక రైల్వేస్టేషన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఏడు (07) జ్యోతిర్లింగ దర్శన యాత్ర సికింద్రాబాద్ ఐఆర్సిటిసి ప్రత్యేక టూరిస్ట్ ప్యాకేజీతో భారత్ గౌరవ్ ప్రత్యేక టూరిస్ట్ రైలును ప్రారంభిం చామన్నారు. ఏప్రిల్ 08న ఐ ఆర్ సి టి సి సప్త జ్యోతిర్లింగ దర్శన యాత్ర సికింద్రాబాద్, మీదుగా ఉజ్జయినికెళ్తుందన్నారు. ఏడు జ్యోతిర్లింగాల దర్శనాలు ఉంటా యని ఉజ్జయినిమహాకాళేశ్వర్, ద్వారకా నాగేశ్వర్, సోమనాథ్, భీమశంకర్, త్రయంబకేశ్వర్, గృశ్నేశ్వర్, జ్యోతిర్లింగాలను సందర్శన అనంతరం తిరిగి ఏప్రిల్ 18 కి తిరుగు ప్రయాణం అవుతుందన్నారు.ఈ యాత్రలో అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం అందించడంతోపాటు హెూటల్ గదులలో బస ఏర్పాట్లు ఉంటాయని, ట్రావెల్ ఇన్సూరెన్స్ కూడా ఉంటుందన్నారు. ప్రతి కోచ్‌లో సెక్యూరిటీగార్డ్, టూర్‌ఎస్కార్ట్ ఏర్పాటు చేయబడిందన్నారు. (కన్ఫామ్ బెర్తులతో), నాన్ ఏసి స్లీపర్ టికెట్ ధర20,980, 3ఏసి 33,735, టు ఏసి 44,375 ఉంటుందని ఆయన తెలిపారు. ఈ సదా అవకాశాన్ని పరిసర ప్రాంతాల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఇతర వివరములకు IRCTCTOURISM.COM గాని లేదా 9701360701, 9281030711, 9281030740, 8287932228 సంప్రదించాలని సూచించారు.

ఎండుతున్న పంటలు...మండుతున్న గుండెలు

- పశువులు,గొర్రెలను మేపుతున్న రైతులు
- పొట్ట దశకు వచ్చిన వరి పొలాలు
- కరువు కోరల్లో దిక్కుతోచని స్థితిలో అన్నదాతలు

నవతెలంగాణ-బొమ్మలరామారం

భూగర్భ జలాలు అడుగంటుతుండడంతో బోరు బావుల్లో నీరు ఇంకిపోతున్నది.చేతికందే దశలో ఉన్న వారి పంటను కాపాడుకునేందుకు అన్నదాతలు నానా తంటాలు పడుతున్నారు.నీళ్ల లేక పశువులకు, గొర్రెలకు పంట పొలాల్లో వదిలేస్తున్నారు.అప్పులు చేసి కొత్తగా బోర్లు వేస్తున్నా. బోరు బావుల్లో పూడికతీత పనులు చేస్తున్న లాభం లేకుండా పోతున్నది. కొద్దిరోజుల్లోనే చేతికి కొస్తుందనుకున్న దశలో నీరు సరి పోక పంటలు ఎండుతుండడంతో అన్నదాతల ఆవేదన అంతా... ఇంకా కాదు.. అప్పులు తెచ్చి పంటలను సాగు చేశామని.. ప్రభుత్వమే తమను ఆదుకోవాలని కోరుతున్నారు. ఇది ఒక్క బొమ్మలరామారం మండలంలోని కాదు యాదాద్రి భువనగిరి జిల్లా మొత్తం ఇదే పరిస్థితి నెలకొన్నది.నీళ్ల లేక చేతికొచ్చి దశలో వరి చేలు ఎండిపోయి పశువులు పాలవుతున్నాయి. బోరుబావులను నమ్ముకుని వరిసాగు చేసిన రైతులు బోరుమని విలపిస్తున్నారు.బోరు బాగానే పోస్తుంది.పంట పండుతుందనే ఆశతో యాసంగిలో వరిసాగు చేసిన రైతులు ఆశలు ఆవిరవుతున్నాయి.నీళ్ల అడుగంటిపోవడంతో పాటు వేసిన బోరుబావులు వట్టిపోవడంతో పంట దక్కించుకోవడానికి రూ. వేలల్లో ఖర్చు చేసి మళ్లీ బోరువేయించినా నిరాశే మిగులుతుంది.పంటలకు నీరు అందక కళ్ళముందే ఎండిపోతుంటే దిక్కులు చూస్తున్నారు.పంటలను కాపాడుకోవాలనే ప్రయత్నంలో అష్ట కష్టాలు పడుతున్నారు. వరిపంటకు నిరందక రైతన్న పరిస్థితి అగమ్యగోచరంగా మారింది..

కీలక దశలో నీటి కొరత

ప్రస్తుతం వరి పొట్ట దశలో ఉంది. ఈ దశ నుంచి గింజలో పాలు నింపే వరకు ఎక్కువమోతాదులో నీరు అవసరం ఉంటుంది. ఈ కీలక దశలో మండలంలోని బోర్లలో నీరు అడుగంటి పోయాయి. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కొంతమంది రైతులు ఏమి చేయాలో తోచక పక్క రైతుల బోర్ల నుంచి డబ్బులు చెల్లించి కొంటున్నారు. ఉష్ణోగ్రతలు పెరగడం కారణం గా చెరువులు, కుంటల్లోని, నీరు ఇంకిపోతున్నాయి. ముందుగా నీటి నిల్వలను బట్టి వేసుకున్న పొలాల్లో పంటలు ఎండిపోవడంతో పశువులకు, గొర్రెలను మేపుతున్నారు.



వరి పంటను పశువులకు మేతగా వేసున్నా

నర్రా బాల్‌రెడ్డి -మర్యాల



నా చిన్నతనం నుండి ఏనాడు కూడా ఇంత నష్టం ఎరగలేదు.పంట చేతికొచ్చే దశలో బోరు నీళ్ల పోయకపోవడంతో 9 ఎకరాలు పూర్తిగా ఎండిపోయింది.పంట కోసం రూ.2.50 లక్షల వరకు ఖర్చు చేశాను.భూగర్భజలాలు పూర్తిగా తగ్గిపోయాయి. మా మండలానికి కాళేశ్వరం నీలో రాకపోవడంతోనే నష్టం జరిగిందని, పక్కనే ఉన్నటువంటి హనుమాన్ చెరువు నింపుతే ఈ పరిస్థితి వచ్చేది కాదని మండిపడ్డారు. వేసిన పంట అంతా పశువులకు మేతగా మారింది.రైతు భరోసా ఇవ్వకుండా రుణమాఫీ చేయకుండా సీఎం రేవంత్ రెడ్డి రైతులను ఇబ్బంది పెడుతున్నారు. ఎండిపోయిన పంటలను పరిశీలించి ప్రభుత్వ నష్టపరిహారం అందజేయాలి.

నీళ్ల లేక గొర్రెలను మేపుతున్నా..

జెట్ట మక్కయ్య- మర్యాల



బావులు, బోర్లలో నీళ్ల పుష్కలంగా ఉండేవి.నాడు మాకున్న కొద్దిపాటి భూమిలో వరి సాగు చేయగా అది కూడా ఎండిపోవడంతో గొర్రెలు మేపుతున్నా. చుట్టుపక్కల కాలువలు, చెరువులో నింపితే ఈ పరిస్థితి వచ్చేది కాదు. పెట్టిన డబ్బులు కూడా వచ్చే పరిస్థితి లేదు. అప్పులు మిగులుతున్నాయి.అధికారులు పంటలను పరిశీలించి ప్రభుత్వం నుంచి పరిహారం అందించి ఆదుకోవాలి.



పెండింగ్ వేతనాలివ్వాలని వినతి

నవతెలంగాణ-వలిగొండ

మండలవ్యాప్తంగా అన్ని గ్రామాలలో గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా సహాయకార్యదర్శి తుర్కపల్లి సురేందర్ అన్నారు.గురువారం గ్రామపంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల కమిటీ ఆధ్వర్యంలో కార్మికుల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.ఎంపీడీఓకు వినతిపత్రం అందజేశారు.ఎన్నికలకు ముందు పంచాయతీ కార్మికుల వేతనాలను ప్రతినెలా చెల్లిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే విస్మరించిందన్నారు. మండలవ్యాప్తంగా అన్ని గ్రామాలలో మల్టీ పర్పస్ కార్మికులకు 3నెలలు, సిబ్బందికి 6నెలల వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు. రాధారపు మల్లేశం, గ్రామ పంచాయతీ కార్మిక సంఘంమండల అధ్యక్షకార్యదర్శుల కొండే.నర్సింహా, ఉక్కుర్తి రాములు, వర్కింగ్ అధ్యక్షులుఎడవెల్లిఎల్లమ్మయ్య, మధు, కందుల.లింగస్వామి, పవిరాల.శ్రీను, లలిత, రాములు, స్వామి, సత్తయ్య, అంజయ్య, సాయిలు, శంకర్, శ్రీరాములు,తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

నవతెలంగాణ-గరిడేపల్లి

గ్రామాల్లో కనీస వసతుల కల్పనే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని కాంగ్రెస్ మండల అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి అన్నారు. మండలంలోని కీత వారి గూడెం గ్రామంలో ఎస్ఆర్ఈజీఏ నిధులు 20 లక్షలతో నిర్మిస్తున్న సిసి రోడ్లకు గురువారం శంకుస్థాపన చేసి మాట్లాడారు. ప్రజా పాలనలో మండల అభివృద్ధికి కృషి జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో మండలంలో నిరంతరాయంగా అభివృద్ధి పనులు జరుగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు రామంజి గౌడ్, రాయినిగూడెం పిఎసిఎస్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీలు షేక్ మునిషా చాంద్ మియా, బాల్దూరి సందీప్, పాకాల రమేష్ నాయకులు కీతా సోమయ్య, పెండెం ముత్యాల గౌడ్, నర్సింగ్ వెంకటేశ్వర్లు, సాగి నరసింహారావు, బానోతు వెంకటేశ్వర్లు, బొల్లెపల్లి సైదులు, సాంబయ్య, వెంకన్న, అంజయ్య, సైదులు, కృష్ణమూర్తి, వెంకయ్య, గుండు సైదులు, వరికుప్పల శ్రీను, నర్సింగ్ వెంకన్న పాల్గొన్నారు.

డ్రెయినేజీ కాలువలు పూర్తి చేయాలి

నవతెలంగాణ-చిట్యాల



వనిపాకల దళిత కాలనీలలో మురికి కాలువల సమస్యలు పరిష్కరించి,ప్రజల ఆరోగ్యాలు కాపాడాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ డిమాండ్ చేశారు.చిట్యాల మండలం వనిపాకల గ్రామ పంచాయతీ ముందు గురువారం ఆ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, ఎంపీఓ సత్య నారాయణ ,గ్రామ కార్యదర్శి రాజు లకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ దళిత కాలనీలో వెంటనే డ్రైనేజీ , పారుశుధ్యం, తాగునీరు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల నాయకులు గుడిసె లక్ష్మీనారాయణ, గ్రామ శాఖ కార్యదర్శి గునగంటి కృష్ణయ్య, మాజీ సర్పంచ్ మేడి నర్సింహా, వివిధ ప్రజా సంఘాల నాయకులు కుకుడాల లక్ష్మయ్య,జనిగ మల్లయ్య, మేడి నర్సింహా,మారయ్య రాంబాబు, గునగంటి యాదయ్య ఉప్పునూతల సత్తయ్య, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్ చరిత్రలో నిలిచిపోతుంది

- **మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి**

నవతెలంగాణ-నల్లగొండప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం బుధవారం శాసనసభలో ప్రవేశపెట్టిన బడ్జెట్ చరిత్రలో నిలిచిపోయే బడ్జెట్ అని రాష్ట్ర రోడ్లు ,భవనాలు ,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. గురువారం ఆయన కలెక్టర్ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ అందరికీ ప్రతిఫలాలు అందించే విధంగా బడ్జెట్లో ప్రయత్నించడం జరిగిందని తెలిపారు. బడ్జెట్లో ఇరిగేషన్ పెద్దపీటవేయగా, అందులో నల్గొండ జిల్లా ముందుందన్నారు. నల్గొండ జిల్లాలో ఈ రబిలో లక్ష ఎకరాల ఆయకట్టు పెరిగిందని, దీని ద్వారా దాన్యం దిగుబడి పెరిగినప్పటికీ రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసి ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని త్వరలోనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నట్లు మంత్రి వెల్లడించారు. బ్రాహ్మణ వెళ్లెములకు బడ్జెట్లో రెండింతలు నిధులు పెంచడం జరిగిందని,



బ్రాహ్మణ వెల్లెములలో నీళ్లు నింపడం ద్వారా భూగర్భ జలాలు పెరిగాయని, కాలువలు, ప్రాజెక్టు పనులు పూర్తి చేసేందుకు గాను 37 కోట్ల రూపాయలను విడుదల చేయడం జరిగిందని, డిసెంబర్ నాటికి లక్ష ఎకరాలకు నీరివ్వాలన్న లక్ష్యాన్ని పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. ఎస్-ఎల్ బి సీలో ప్రమాదం జరిగి 8 మంది చనిపోవడం బాధాకరమని అన్నారు. పాఠశాల విద్యలో భాగంగా 11 వేల కోట్ల రూపాయలతో 58 ఇంటిగ్రేటెడ్ పాఠశాలు ఒక్కొక్కటి 200 కోట్లతో నిర్మిస్తున్నామని, ఇందులో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అన్ని వర్గాల పిల్లలకు 6 నుండి 12వ తరగతి వరకు ఉచిత విద్యను అందించడం జరుగుతుందని, ధనవంతుల పిల్లలు చదువుకున్నట్లుగానే ఈ పాఠశాలల్లో పిల్లలు చదువుకోవచ్చని స్పష్టం చేశారు . వృత్తి విద్య, ఉపాధి అవకాశాలలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఏటీసీలను మంజూరు చేయడం జరిగిందని, నల్గొండ లో 75 కోట్ల రూపాయలతో నిర్మించిన ఏ టి సి లు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.యువతకు ఉద్యోగ అవకాశాలలో భాగంగా స్కిల్ యూనివర్సిటీ, జాబ్ మేళాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఆర్ అండ్ బి బడ్జెట్లో భాగంగా 5900 కోట్లతో 12,000 కిలోమీటర్ల రోడ్లకు వచ్చేనెల 2న టెండర్లు పిలువనున్నామని తెలిపారు. నూతన హైకోర్టు భవనాన్ని, 2700 కోట్లతో ఉస్మానియా ఆసుపత్రి నూతన భవనాన్ని నిర్మించనున్నామని చెప్పారు. ఈ సమావేశంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవా ర్ పాల్గొన్నారు.

చక్రయ్య కుటుంబానికి అండగా ఉంటాం

- **చట్టం తనపని తాను చేస్తుంది: ఎమ్మెల్యే సామెల్**

నవతెలంగాణ-నూతనకల్



ఇటీవల హత్యకు గురి అయిన మండల పరిధిలోని మిర్యాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ మెంచు చక్రయ్య కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీతో తాను అండగా ఉంటానని అన్నారు.. గురువారం మృతుని కుటుంబ మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు.లక్ష రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ హత్యచేసిన నేరస్తులను చట్టం శిక్షిస్తుందని చట్టం తన పను తాను చేస్తుందని ఎవరు ఆందోళన చెందొద్దని అన్నారు. హత్య జరిగిన మరుసటి రోజే అసెంబ్లీ సమావేశాలు ఉండడంతో అసెంబ్లీలో హత్య విషయాన్ని ప్రస్తావించి సభా దృష్టికి తీసుకొచ్చానని చట్టం నేరస్తులను కఠినంగా శిక్షిస్తుందని అన్నారు. ఆయన అభిమానులు ధైర్యంగా ఉంటూ ఎటువంటి అవాంఛన చర్యలకు పాల్పడకుండా తమ దినసరి పనులు తాను చేసుకోవాలని కోరారు గ్రామ ప్రజలను శ్రీ సీతారామచంద్రస్వామి చల్లగా చూస్తాడని అన్నారు ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవనం కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ నాయకులు చిప్పలపల్లి యాదగిరి, మందుల బాను కిరణ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్, ఎలిమినేటి కృష్ణ ప్రశాంత్, దరిపల్లి వీరన్న, చురకంటి చంద్రారెడ్డి పగ్గిళ్ళ అశోక్ రెడ్డి పాల్వాయి నాగరాజు ఇరుగు కిరణ్ తునుకూరి సైదులు గౌడ్ యాస శంకర్ రెడ్డి భూ రెడ్డి సంజీవరెడ్డి , బొల్లెపల్లి సాయి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడు

- **పీసీసీ అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరావు**

నవ తెలంగాణ-సూర్యాపేట



కాంగ్రెస్ నాయకులపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నా కేటీఆర్ నోరు అదుపులోకి పెట్టుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని పీసీసీ అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరావు హెచ్చరించారు. గురువారం సాయంత్రం స్థానిక జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పది సంవత్సరాలు మంత్రిగా పనిచేసిన కేటీఆర్ హుందాగా మాట్లాడాల్సింది పోయి ఇష్టం వచ్చినట్టు మాట్లాడడం తగదన్నారు. అధికారం పోయి మతి భ్రమించి మాట్లాడుతున్నారని ప్రజాస్వామ్యంలో హుందాగా ఉండాలని సూచిస్తున్నామని పేర్కొన్నారు. లేకపోతే తాము కూడా ఎక్కువ మాట్లాడగలమని హెచ్చరించారు. ఈ సమావేశంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు యండి అంజద్ అలి, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ కక్కిరెని శ్రీనివాస్,జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం,చివ్వేంల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధారవత్ వీరన్న నాయక్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శులు రుద్రంగి రవి,నాగుల వాసు, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, రెబల్ శీను, రావుల రాంబాబు, ఆలేటి మాణిక్యం, ఊట్కూరి దివ్య, సిరివెళ్ల శబరినాద్, కేతిరెడ్డి శకుంతల, సంజయ్, పిడమర్తి శంకర్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

అంకెల గారడిగా రాష్ట్ర బడ్జెట్

- **సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు రణపంగకృష్ణ**

నవతెలంగాణ-పెన్‌పహాడ్

తెలంగాణ రాష్ట్ర వార్షిక బడ్జెట్ అప్పు చేసి పప్పు కూడులాగ, అంకెల గారడిగా ఉందని ఈ బడ్జెట్‌లో గ్రామ పంచాయితి, మున్సిపల్, ఆశ, అంగన్వాడీ వర్కర్ల జీతబత్యాల ఊసెత్తని తీరు స్పష్టంగా కనిపిస్తుందని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు రణపంగకృష్ణ ప్రభుత్వాన్ని విమర్శించారు. గురువారం రాష్ట్ర బడ్జెట్‌పై మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2025-26 రాష్ట్ర బడ్జెట్ మూడు లక్షల కోట్లకు పైగా ఎంతో కేటాయింపులు చేసినా బడ్జెట్‌లో ఎన్నికల హామీలకు పెద్ద పీట వేసినట్లుగా కనిపించిన కేటాయింపులు సరే కానీ ఖర్చు ఎలా చేస్తారో చెప్పలేదని, యిది పూర్తిగా బట్టిగారి భ్రమల బడ్జెట్ తప్ప మరోకటి కాదనీ ఆయన ప్రభుత్వాన్ని విమర్శించారు. మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా నెలకు 2500 ఇస్తామన్న ప్రభుత్వం బడ్జెట్లో కనీసం ప్రస్తావనే లేదు దళితుల సంక్షేమం కోసం అంబేద్కర్ అభయహస్తం ద్వారా దళితులను ఆదుకుంటామని గొప్పలు చెప్పిన ప్రభుత్వం బడ్జెట్లో దీని గురించి ప్రస్తావనే లేదు నిరుద్యోగ యువతీ గురించి ఒక్క మాట కూడా చెప్పలేదు ఉపాధి హామీ తగిన నిధులు కేటాయించలేదు ఇందిరమ్మ ఇండ్లు ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు తగిన నిధులు కేటాయించడంలో ఘోరంగా విఫ్లమైందని అన్నారు.

తాటికల్ రోడ్డును సీసీ రోడ్డుగా మార్చండి

నవ తెలంగాణ -నకిరేకల్



పట్టణంలోని తిప్పర్తి రోడ్డు వయా తాటికల్ రోడ్డు నుండి పెట్రోల్ బంక్ వరకు ఉన్న గుంతల రోడ్డును సీసీ రోడ్డుగా మార్చాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి ఒంటెపాక వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని 19, 20 వార్డులలో ఆ పార్టీ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పట్టణంలోని తాటికల్ రోడ్డు గుంతల మయంగా మారడంతో ప్రయాణికులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలంలో గుంతలలో వర్షపు నీరు నిల్వ ఉండటంతో ఈగలు దోమలు పెరిగి ఆ ప్రాంత ప్రజలు అనారోగ్యంతో బాధపడుతున్నారని పేర్కొన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి ఆ రోడ్డును సీసీ రోడ్డుగా మార్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు సాకుంట్ల నరసింహ, ఒంటెపాక కృష్ణ, గింజల లక్ష్మి, ఏర్పుల తాజేశ్వర్, చెన్నబోయిన నాగమణి, బహు రోజు ఇందిర, పన్నాల శశికళ, ఒంటెపాక జమదగ్ని మర్రి వెంకటయ్య పాల్గొన్నారు.

త్రిపురారం : మండలంలోని పెద్దదేవులపల్లి గ్రామంలో సీపీఐ (ఎం)మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం పోరుబాట చేపట్టారు. గ్రామంలో 1,3 వ వార్డు లలో మురుగు కాలువలు లేకపోవడంతో రోడ్లపై నీళ్లు నిలిచి గుంతలమయంగా మారాయన్నారు. వర్ష కాలం వస్తే బజారులో నడినడానికి నానా ఇబ్బందులు పడుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు . నీటి సరఫరా వ్యవస్థ కూడా సరిగా లేనట్లు గుర్తించారు. ఆ పార్టీ మండల కార్యదర్శి దైద శీను మాట్లాడుతూ కొత్త పించన్ల, నూతన రేషన్ కార్డుల జారీ ఇంకా జరగలేదన్నారు . సమస్యల పరిష్కారం కోసం మండల ప్రభుత్వ కార్యాలయం నిరాహార దీక్షలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చందనబోయిన లక్ష్మయ్య, చందనబోయిన రామచంద్ర, అంజయ్య ,సుధాకర్, శీను, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

కేతపల్లి : కాసనకోడు గ్రామంలోని మూసీ కుడి కాలువ మూడవ డిస్ట్రిబ్యూటరీ కెనాల్ నుంచి మూసి ప్రాజెక్టు వద్ద ఉన్న మూసి గురుకుల పాఠశాల వరకు బీటీ రోడ్డు నిర్మించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వెంకులు డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని బొప్పారం గ్రామంలో ప్రజా సమస్యలపై పోరుబాట కార్యక్రమంలో భాగంగా ఆ పార్టీ మండల టీం సర్వే నిర్వహించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలు పరిష్కరించాలని గ్రామ కార్యదర్శి కి వినతి పత్రం ఇచ్చి గ్రామపంచాయతీ కార్యాలయం ధర్నా నిర్వహించారు. బొప్పారం గ్రామంలో అనేక కుటుంబాలు ఇల్లు లేక ఇళ్ల స్థలాలు లేక ఇబ్బందులతో ఒకే ఇంటిలో రెండు మూడు కుటుంబాలు జీవనం సాగిస్తున్నారన్నారు. అనేకమంది వృద్ధాప్య వికలాంగుల పెన్షన్ల కోసం రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తా ఉన్నారు అని అన్నారు. ప్రభుత్వం వెంటనే ఈ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి లూర్దు మరయ చౌగోని నాగయ్య సుంకరి సత్తయ్య గుండా గోని భాగ్యమ్మ నీలం సైదులు నీలం సుగుణమ్మ సోమయ్య ఎల్లమ్మ ధర్మారెడ్డి వెంకన్న పాల్గొన్నారు.

పనులు వేగవంతానికి కార్యాచరణ రూపొందించాలి: ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఆలేరు టౌన్



గంధమల్ల రిజర్వాయర్ కొరకు భూసేకరణ చేపట్టాలని, నిర్మాణ పనులు వేగవంతం కొరకు తగిన కార్యాచరణ రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అధికారులను ఆదేశించారు. ఆలేరు నియోజకవర్గకేంద్రంలో గురువారం ఎంపీడీవో కార్యాలయంలో గంధమల్ల రిజర్వాయర్ నిర్మాణం, భూసేకరణ అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ గంధమల్ల రిజర్వాయర్ వల్ల అతి తక్కువ భూసేకరణ, ఎలాంటి ముంపు గ్రామాలు లేకుండా 1.41 టీఎంసీ ప్రతిపాదనతో ప్రభుత్వం నిర్ణయించడంతో తగు చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్, రెవెన్యూ సిబ్బందికి తగిన సూచనలు చేశారు.ఆలేరు నియోజకవర్గంలో గోదావరి జలలతో 100కు పైగా చెరువులు నింపడానికి కృషిచేసిన ఇరిగేషన్ అధికారులను ప్రభుత్వ విప్‌తో కలెక్టర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ హనుమంతరావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి,ఎస్సీ ఇ ఇరిగేషన్ అధికారి శ్రీనివాస్, ఈఈలు, ఏఈలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

వేసవి దొంగతనాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- **చౌటుప్పల్ ఏసీపీ పటోళ్ల మధుసూదన్‌రెడ్డి**

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం



వేసవికాలంలో దొంగతనాలు ఎక్కువగా జరిగే అవకాశాలు ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చౌటుప్పల్ ఏసీపీ పటోళ్ల మధుసూదన్‌రెడ్డి కోరారు. గురువారం ఆయన 'నవతెలంగాణ'తో మాట్లాడారు.దొంగతనాలపై బయటపడినందుకు ప్రజలకు సూచన చేశారు.-రాత్రి సమయాలలో ఆరుబయట నిద్రించేటప్పుడు ఒంటిపై విలువైన ఆభరణాలను ధరించకూడదన్నారు.ఇంటిలో ఒకరైనా పడుకునేట్లు చూడాలన్నారు.ఇంటి తాళం వేసి ఉంచినట్లయితే తాళం పగులగొట్టి, ఇంటి వెనుక నుండి మీ ఇంటిలోనికి ప్రవేశించి ఇంటిలో ఉన్న విలువైన వస్తువులను, ఆభరణాలను,నగదును దోచుకొనిపోయే అవకాశం ఉందన్నారు. అత్యవసరంగా ఏ ఊరికి, టూరుకు వెళ్లాల్సి వస్తే ఇంటిలో విలువైన వస్తువులు,ఆభరణాలు, నగదు ఉంచకూడదన్నారు.వాటిని బ్యాంక్ లాకర్‌లో గాని భద్రమైన చోట దాచుకోవడం మంచిదన్నారు. బీరువా తాళం చెవులు బీరువా పైన, పరుపు కింద,పోపుల డబ్బాలలో పెట్ట కూడదన్నారు.సురక్షితమైన ప్రదేశం లో దాచుకోవాలన్నారు. ఇంటిలోపల, బయట లైటు వేసి ఉంచాలన్నారు.-ఊరికి వెళ్ళిన తరువాత కూడా అప్పుడప్పుడు మీ ప్రక్క ఇంటి వారికి ఫోన్ చేసి మీ ఇంటి భద్రతా వివరాలు తెలుసుకుంటూ ఉండాలన్నారు.పేపర్ బాయ్, పాల వారికి రావద్దని ముందే చెప్పడం మంచిదన్నారు.-మీ ఇంటికి సీసీ కెమెరాలను సొంతంగా ఏర్పాటు చేసుకొని డీవీఆర్‌ని రహస్య ప్రదేశాలలో భద్రపరచుకోవాలన్నారు.మీకు ఎవరి కదలికలమీదనైనా అనుమానం వస్తే టోల్ ఫ్రీ నెంబర్ 100 లేదా112 కు కాల్ చేసి చెప్పాలన్నారు.రాచకొండ కంట్రోల్ రూమ్ నెం: 87126 62666 లేదా వాట్సాప్ కంట్రోల్ నెం: 87126 62111 కు డయల్ చేయండి వెంటనే స్పందిస్తామన్నారు.మీ బ్యాంక్ అకౌంటు,ఏటీఎం కార్డ్, ఓ.టి.పి. వివరాలను ఎవరికీ చెప్ప కూడదన్నారు.సైబర్ మోసాగాళ్ళ వలలో చిక్కి మోసపోవద్దన్నారు.ఏ బ్యాంక్ వారు ఈ వివరాలు అడగరని తెలుసుకోండన్నారు. మీ భద్రత మీ చేతుల్లోనే ఉందన్నారు. పలు సూచనలతో రాచకొండ పోలీస్ కమిషనర్ జి.సుధీర్ బాబు పేరున తెలంగాణ పోలీస్ శాఖ ముద్రించిన ప్రచార కరపత్రాలను వ్యాపారకేంద్రాలు,హోటళ్లు, టిఫిన్ సెంటరులు, జన సందడి ప్రదేశాలు సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు.

పట్టణ పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు చేయాలి

నవతెలంగాణ -క్లాక్‌టవర్



పట్టణ పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని అమలు చేయాలని కోరుతూ ఈ నెల 24న ఆర్డీవో కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నా ను జయప్రదం చేయాలని పట్టణ పేదల సంఘం కన్వీనర్ దండెంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని నడ్డివారిగూడెంలో ముఖ్యమంత్రి లేఖ పై ఇంటింటికి సంతకాల సేకరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భూమిలేని పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ప్రకారం సంవత్సరానికి 12000 ఇస్తామని ఎన్నికల్లో వాగ్దానం చేసిందని అన్నారు అది నేడు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఉపాధి హామీ కూలీలకు మాత్రమే ఇస్తామనడం సిగ్గుచేటన్నారు. పట్టణ ప్రాంతాలలో ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 26 ఆర్డీవో కార్యాలయం ధర్నా కు పట్టణ పేదలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పట్టణ పేదల సంఘం కన్వీనర్ గా దండెంపల్లి సత్తయ్య, మరో 25 మంది కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పేదలు యాదగిరి మురళి లక్ష్మణ్ అలివేలు పార్వతమ్మ వెంకటమ్మ పాల్గొన్నారు.

అభివృద్ధికి ఆమడదూరంగా గిరిజన తండాలు

నవ తెలంగాణ-పెద్ద అడిశర్లపల్లి



గ్రామీణ ప్రాంతాల్లోని మారుమూల గిరిజన తండాలు, గూడాలు నేటికి అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్నాయని, మౌలిక సదుపాయాలు లేక ప్రజలు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడు కంబాలపల్లి ఆనంద్ ఆవేదన వ్యక్తం చేశారు.గురువారం మండలంలోని బూడిద గట్టు తండాలో ఆ పార్టీ అధ్వర్యంలో నిర్వహించిన పోరుబాట కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మండల కేంద్రానికి దూరంగా కృష్ణ పట్టి అటవీ ప్రాంతంలో ఉన్న తండాల,గూడాలకు సరైన రోడ్డు సౌకర్యం లేకపోవడంతో రైతులు పండించిన పంటలు అమ్ముకోవడానికి రవాణా వ్యవస్థ దుర్లభంగా మారిందని,పాలకులు ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు అనుగుణంగా అటవీ,పర్యావరణ అనుమతులు కేంద్ర ప్రభుత్వం నుండి పొంది రోడ్ల నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎల్లాపురం గ్రామంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 2023 సంవత్సరంలో అప్పటి విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి 33/11కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ కు శంకుస్థాపన చేయగా,పనులు ప్రారంభించి వదిలేశారు.వెంటనే సబ్ స్టేషన్ పనులు పూర్తి చేసి త్రీ ఫేజ్ విద్యుత్ అందించి రైతుల పైర్లు ఎండిపోకుండ కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కావలి కృష్ణయ్య,ఆర్ఓఎఫ్ఆర్ చైర్మన్ హనుమ,మోతిలాల్ జాన్, సురేష్,శోక్లా,బాల్య పాల్గొన్నారు.

ఊస తిరుగుతున్న వరి చేలు

- **ప్రతి కారు 10 నుండి 20 శాతం వరకు నష్టపోతున్న రైతాంగం**

నవతెలంగాణ-రామన్నపేట



పంటల సాగులో రైతుకు కష్టాలు వైపే లాగా ఉంటాయని అంటారు అనుభవ రైతులు. నష్టం, కష్టం ఉండని సీజన్ ఉండనే ఉండదని కరాకండిగా చెప్పవచ్చు. కొన్ని తెగుళ్లను, కొన్ని కీటకాలను రైతులు సమర్థవంతంగానే అరికడుతున్న ఊస తిరిగి గింజలు తాలుగా మారడానికి కారణం అవుతున్న కీటకాన్ని నాశనం చేయడంలో విఫలం అవుతున్నారని చెప్పక తప్పడం లేదు. ఊస తిరిగి కంకులు తాలూగా మారిన తర్వాత రైతులు హడావుడిగా వివిధ రకాల మందులను పిచికారి చేస్తూ మరింతగా నష్టాలను మూటకట్టు కుంటున్నారు. ఊస తిరగడానికి కారణం అవుతున్న కీటకాన్ని, పురుగులను గుర్తించి నాశనం చేయడానికి నాటువేసిన 15 రోజుల నుండే అప్రమత్తంగా వహించాలని శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. ప్రతి సీజన్‌లో ఊస తిరుగుడు మూలంగా 10 నుంచి 30 శాతం వరకు వరి పంట దిగుబడులను నష్టపోతున్నామని పలు రైతులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. దీని నివారణ కోసం వ్యవసాయ అధికారులు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని రైతు సంఘాలు సూచిస్తున్నాయి.

సామూహిక నివారణ చర్యలు చేపట్టాలి

కాండం తోలుచు పురుగు (మొగి పురుగు) రావడానికి గల ముఖ్య కారణాలు పంట మార్పిడి చేయకుండా కంటిన్యూగా వరి సాగు చేయడం..పురుగు నివారణ చర్యలు అనేవి సామూహికంగా చేయకుండా, రైతులు ఎవరికి వారే చేసుకోవడం వల్ల పురుగు నివారణ కష్టమవుతుంది.

నివారణ చర్యలు

పంట మార్పిడి చేసుకోవడం. పొలంలో పాత పంట యొక్క అవశేషాలు లేకుండా చూసుకోవాలి. పురుగు ఉధృతిని నారు మడి నుంచి యాజమాన్య చర్యలు పాటించినట్లయితే పురుగుని నారుమడి దశ నుంచే మనం నివారించడానికి అవకాశం ఉంటుంది. ఇందుకుగాను నారు పీకడానికి ఒక వారం రోజుల ముందు కార్బో ఫిరాన్ 3జి గుళికలు ఎకరానికి ఒక కేజీ చొప్పున చల్లుకున్నట్లయితే పురుగు ఉధృతిని నారుమడి దశలోనే నివారించుకోవచ్చు. నాటు వేసిన 15 రోజులకు తర్వాత పైరు పిలుకలు వేసే దశలో లేత పైరుని నష్టపరిచి పైరును పిలకలు వేయకుండా నష్టపరుస్తుంది. దీని నివారణకు గాను ఎకరానికి 6 కేజీల చొప్పున కార్ట్ ఆఫ్ హైడ్రోక్లోరైడ్ గుళికలను ఎకరానికి చల్లుకున్నట్లయితే పురుగు ను నివారించుకోవచ్చు. పైరు చిరు పొట్ట దశలోకి రాగానే పురుగు అనేది మూడోసారి పైరుని నష్టపరుచుటకు సిద్ధమవుతుంది. ఈ దశలో గనక పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటుంది. అరికట్టనట్లయితే పంట 20 నుంచి 30శాతం వరకు నష్టపోయే అవకాశం ఉంటుంది. పైరు పొట్ట దశలో ఉన్నంతసేపు మనకు మామూలుగానే కనిపిస్తుంది. కానీ ఈనిన తర్వాత తెల్ల కంకులు బయటకు రావడం వలన పురుగు ఉధృత అనేది గమనించొచ్చు. కాబట్టి పురుగుని నివారించుకోవడానికి చిరు పొట్ట దశలో కాటా హైడ్రోక్లోరైడ్ 50శాతం వేటబుల్ పౌడర్ లేదా కొరాజిన్ లేదా క్లోరిపైరిఫాస్ అనే మందుని పిచికారి చేసి తెగులు పూర్తిగా నివారించుకోవచ్చునని వ్యవసాయ అధికారులు తెలియజేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
శుక్రవారం | మార్చి 21, 2025 | www.navatelangana.com

ఎల్‌ఓసీ అందజేత



నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని చందుపట్ల గ్రామానికి చెందిన కొల్లు నరసయ్య అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆ కుటుంబానికి ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన రూ. 3 లక్షల ఎల్‌ఓసి కాపీని అందజేశారు. అదేవిధంగా కేతపల్లి మండలం గుడివాడ గ్రామానికి చెందిన రాచూరి వెంకన్న రూ 5 లక్షల ఎల్‌ఓసి కాపీని అందజేశారు ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు గాధగోని కొండయ్య, దాసరి వీరార్జున్ రెడ్డి, చిలుకూరి లక్ష్మీనరసయ్య, ఒంటెపాక శ్రీకాంత్, పన్నాల శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంకు సన్మానం



నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో గురువారం ఆ పార్టీ మండలకార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా ఎమ్మెల్సీగా ఎన్నికైన నెల్లికంటి సత్యంను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ సత్యం మాట్లాడుతూ ఎమ్మెల్సీగా అవకాశం కల్పించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా కమ్యూనిస్టు పార్టీ నాయకత్వానికి, గత ఎన్నికల్లో పొత్తులో భాగంగా మిత్ర ధర్మాన్ని పాటించి ఎమ్మెల్సీ ఇచ్చిన కాంగ్రెస్‌పార్టీకి కృతజ్ఞతలు తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి కోసం కృషిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పల్లె నర్సింహా, పగిళ్ల మోహన్‌రెడ్డి, ఉడుత రామలింగం, ఎస్.ఎ.రహమాన్, కొండూరు వెంకటేశ్, సుధాకర్, నర్సింహా, రాములు, అంజయ్య భిక్షపతి, యాదయ్య, పాపయ్య, కృష్ణ, కౌసల్య, భాస్కర్, రాజు, దర్శన్, బుచ్చయ్య పాల్గొన్నారు.

శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ఎగ్జామ్స్ సెంటర్‌ను రద్దు చేయాలి

- ఓయూ జేఏసీ నేత సోమగాని నరేందర్‌గౌడ్

నవతెలంగాణ-హుజూర్‌నగర్

శ్రీ చైతన్య హైస్కూల్ యొక్క కేంద్ర కార్యాలయం ఖమ్మంలో ఆదాయపు పన్ను దాడులు జరిగినందున, అదే సంస్థకు చెందిన హుజూర్‌నగర్‌లోని శ్రీ చైతన్య హైస్కూల్‌కు కేటాయించిన టెన్త్ క్లాస్ వార్షిక ఎగ్జామినేషన్ సెంటర్‌ను రద్దు చేయాలని ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ నేత సోమగాని నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక ఆర్డీఓ తరుపున గురువారం డివిజనల్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ ప్రకాష్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సోమగాని నరేందర్ గౌడ్ మాట్లాడుతూ.. శ్రీ చైతన్య పాఠశాలలో ఇరుకు గదులు, సరైన టాయిలెట్ మంచినీటి వసతులు కూడా లేవన్నారు. ఈ పాఠశాలపై ఇప్పటికే పట్టణంలో పలు రకాలైన అవినీతికి సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయన్నారు. ఈ సెంటర్లో జరిగే ఎస్ఎస్‌సి పరీక్షలు కూడా అవకతవకలు జరిగే



అవకాశాలు ఉనయన్నారు. ఇటువంటి పాఠశాలకు అధికారులు సెంటర్ ని కేటాయించడం దుర్మార్గమన్నారు. ఇంతకంటే మెరుగైన వస్తువులు ఉన్న పాఠశాలలు పట్టణంలో చాలా ఉన్నాయని, ఈ ఎగ్జామ్ సెంటర్‌ని రద్దుచేసి వేరే పాఠశాలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధిక ఫీజులను ముక్కు పిండి వసూలు చేస్తూ ప్రభుత్వానికి మాత్రం తప్పుడు లెక్కలు చూపిస్తూ మోసపూరిత విధానాలను అవలంబిస్తూ ఉండడం వల్ల ఈనెల 11వ తేదీన ఖమ్మం నగరంలోని ఇల్లెందు రోడ్డులో గల శ్రీ చైతన్య కార్యాలయంలో ఆదాయపన్ను అధికారులు దాడులు చేశారనీ, నల్లధనాన్ని పోగేసుకుంటూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న ఇటువంటి విద్యాసంస్థకి కేటాయించిన టెన్త్ యాన్యువల్ ఎగ్జామ్ సెంటర్‌ని రద్దుచేసి స్థానిక గర్ల్స్ హైస్కూల్ లేదా ఎస్ఎస్పి క్యాంప్ హైస్కూల్‌లలో ఏదో ఒక ప్రభుత్వ స్కూలుకు కేటాయించాలని ప్రభుత్వ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ మానవ హక్కుల సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు దార మనోహర్, కన్స్యూమర్ ఫోరం డివిజన్ అధ్యక్షులు పందిరి యల్లారెడ్డి, కన్స్యూమర్ ఫోరం గరిడేపల్లి మండల అధ్యక్షులు పిల్లుట్ల లింగయ్య మరియు సామాజిక కార్యకర్త లింగం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్‌లో మొండిచేయి



- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శి చింతల శివ,లావుడియా రాజు

నవతెలంగాణ-భువనగిరి

రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయిచాలని, బడ్జెట్‌ను సవరించాలని, పెండింగ్‌లో ఉన్న రూ.4300 కోట్లు విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతల శివ, లావుడియా రాజు డిమాండ్ చేశారు.గురువారం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర పత్రాలను భువనగిరి జిల్లా కేంద్రంలో ప్రిన్స్ చౌరస్తా దగ్గర జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతులను దహనం చేసి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్‌లో రాష్ట్ర ప్రభుత్వం మొండిచేయి చూపిందన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 24,108 కోట్లు కేటాయించిందన్నారు. కేవలం 7.57శాతం మాత్రమే కేటాయించారన్నారు. కొటారి కమిషన్ ప్రకారం విద్యా రంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని చెబుతుంది కానీ కొఠారి కమిషన్ ప్రకారం విద్యారంగానికి కేటాయింపులు చేయడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఈర్లరాహుల్, పట్టణ అధ్యక్షులు నెహల్, జిల్లా కమిటీ సభ్యులు కార్తీక్, భవాని శంకర్, పట్టణ నాయకులు మహేష్, వినయ్, మస్తాన్, డీవైఎఫ్ఐ నాయకులు సాజిద్ పాల్గొన్నారు.

ఎన్‌పీఆర్డీ ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతులు దహనం



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో వికలాంగుల సంక్షేమానికి నిధులు కేటాయించడంలో నిర్లక్ష్యానికి నిరసనగా ఎన్‌పీఆర్డీ ఆధ్వర్యంలో స్థానిక వినాయక చౌరస్తా వద్ద బడ్జెట్ పత్రాలను దహనం చేశారు.ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు స్వరూపంగా ప్రకాష్, వనం ఉపేందర్ మాట్లాడారు.గతేడాది మాదిరిగానే ఈ సంవత్సర బడ్జెట్‌లో వికలాంగుల అభివృద్ధికి సంక్షేమానికి నిధులు కేటాయించ లేదన్నారు.ఎన్నికలకు ముందు ఆసరా పెన్షన్లు పెంచుతామని ఇచ్చిన కామినేని నెరవేర్చలేదన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లేపల్లి స్వామి, నాయకులు కృష్ణ, ఇస్తారి, జగన్, అచ్చయ్య సురూపంగా ఓంకార్, యాదగిరి, లక్ష్మయ్య పాల్గొన్నారు.

సమాజ చైతన్యమే కవిత్వ లక్ష్యం

నవతెలంగాణ- మిర్యాలగూడ టౌన్

సమాజ చైతన్యమే లక్ష్యంగా రాసిన కవిత్వం కలకాలం నిలుస్తుందని ప్రముఖలి సాహితీవేత్త డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి అన్నారు. చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామానికి చెందిన ప్రముఖ కవి రావిరాల బుచ్చయ్యలి రాసిన చైతన్య బావుటా ,విముక్తి పథంలో రెండు గ్రంథాలను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. గురువారం ఉదయం 11గంటలకు హైదరాబాదులోని మౌలాలి రైల్వే ఇన్స్టిట్యూట్లో జరిగిన రావిరాల బుచ్చయ్య పుస్తకాల ఆవిష్కరణ సభలో నరసింహారెడ్డి మాట్లాడుతూ రావిరాల తన జీవితంలో కడదాకా ఒక సైద్ధాంతిక నిబద్ధత కలిగిన కవిగా నిలిచారని కొనియాడారు. తెలంగాణ సాహితీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఆనందాచారి మాట్లాడుతూ జీవితమంతా సమాజంలో సమతా మమతా సాధన కోసం రావిరాల బుచ్చయ్య త్రికరణ శుద్ధిగా కవిత్వం రాశారన్నారు. జిల్లా అధ్యక్షులు కుకుడాల గోవర్ధన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ పర్యావరణవేత్త ఎదుల్ల అంజిరెడ్డి మాట్లాడుతూ ఐదు దశాబ్దాలుగా చైతన్యాన్ని నింపే కవిత్వం రాసిన కవిగా రావిరాల బుచ్చయ్య సాహిత్య చరిత్రలో నిలిచిపోతారన్నారు. సృజన సాహితీ అధ్యక్షులు పెరుమాళ్ళ ఆనంద్ మాట్లాడుతూ రావిరాల బుచ్చయ్య లో గొప్ప కథకుడు ఉన్నాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వట్టిమర్తి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు నర్రా లవేందర్రెడ్డి, సృజన సాహితీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సాగర్ల సత్తయ్య ,ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగి నర్రా భాస్కర్ రెడ్డి, తెలంగాణ సాహితి జిల్లా ఉపాధ్యక్షులు లిబార్ల గోపికృష్ణ, ఆర్టీసీ కాలనీ అధ్యక్షులు రాజా రామ్మోహన్ రాయ్ , డాక్టర్ రాపోలు రామకృష్ణ వారి కుటుంబ సభ్యులు రావిరాల సుమతి,సమత, మమత ,కిషన్ ,రమాకాంత్ ,హారిక తదితరులు పాల్గొన్నారు.

84 శాతం మందికి ఉచితంగా సన్నబియ్యం

- పౌరసరఫరాల, భారీ నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-మఠంపల్లి

స్వతంత్ర భారతదేశ చరిత్రలోనే 84 శాతం మందికి ఉచిత సన్నబియ్యం ఉగాది రోజు అందించబోతున్నామన్నామని, ఈనెల 30న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న బియ్యం పంపిణీకి మట్టపల్లికి రానున్న సందర్భంగా ఏర్పాట్లను



పరిశీలించేందుకు వచ్చిన మంత్రి ఉత్తమ్ విలేకరులతో మాట్లాడారు. నాణ్యమైన సన్నబియ్యం ఇచ్చే పవిత్ర కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రిని ఆహ్వానించామని తెలిపారు. గతంలో ప్రజలకి ఇచ్చిన దొడ్డు రకం బియ్యం ప్రజలు తినకుండా 5 రూపాయలకే కోళ్ల ఫారం లకి, మిల్లర్లకి అమ్మటం జరిగి దుర్వినియోగం అయ్యాయని, అందుకే నిరుపేదల ఆకలి తీర్చేందుకు సన్న బియ్యం ఇచ్చి విప్లవాత్మక మార్పు తీసుకరాబోతున్నమని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఎన్నికైన మొదటి రోజు నుండి ప్రజలకి ఉపయోగపడే విధంగా అద్భుతమైన పరిపాలన అందజేస్తున్నామని తెలిపారు. అంతకుముందు మట్టపల్లి నరసింహ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మీరు వెంట మిర్యాలగూడ ఎమ్మెల్యే భక్తుల లక్ష్మారెడ్డి కలెక్టర్ నంద లాల్ పవర్, మల్టి జోన్ 2 రేంజ్ ఐజీ సత్యనారాయణ,ఎస్పీ నరసింహ, అదనపు కలెక్టర్ పి రాంబాబు,ఆర్డీఓ శ్రీనివాసులు, సిఐ చరమందరాజు, తాసిల్దార్ మంగా రాథోడ్,ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లి రావు చెన్నూరు, విజయకుమార్, ఈఓ నవీన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్యమంత్రి సామల శివారెడ్డి, తన్నీరు మల్లికార్జున్, రామిశెట్టి అప్పారావు, దొంగరి వకటేశ్వర్లు ,నిజాముద్దీన్, సింగారపు సైదులు, కోతి సంపత్ రెడ్డి, వంటి పులి శ్రీనివాస్, ఎల్లారెడ్డి, పిచ్చిరెడ్డి, భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపనులను దశలవారీగా పూర్తి చేస్తాం



- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-ఆలేరుటౌన్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపనులను దశలవారీగా పూర్తి చేస్తామని రాష్ట ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. నియోజకవర్గ కేంద్రంలో గురువారం ఎంపీడీవో కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులపై జిల్లా అడిషనల్ రెవెన్యూ కలెక్టర్ వీరారెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ హనుమంతరావు తో కలిసి మాట్లాడుతూ మొదటి దశలో 47 మంది ఎంపిక చేశామన్నారు.మండలంలోని మంత పురి గ్రామానికి చెందిన మహిళలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ నిర్మాణ ప్రక్రియలో మహిళల బ్యాంకు అకౌంట్ కు డబ్బులు జమవుతాయన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సొంత ప్లాట్లలో 15 మంది ముగ్గుపోసుకున్నారని తెలిపారు. డిఈ, ఏ ఈ సూచనల మేరకు మార్కు చేయగా మంచి రోజు చూసుకొని ముగ్గు పోసుకుంటారన్నారు.సంబంధిత శాఖ అధికారులు సూచన మేరకే ఇళ్ల నిర్మాణం జరగాలని సూచించారు. ఆర్డీవో కృష్ణారెడ్డి , ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ ఐనాల చైతన్య మహేందర్‌రెడ్డి,ఎమ్మార్వో అంజిరెడ్డి, ఎంపీడీవో సత్య ఆంజనేయ ప్రసాద్,మండల ప్రత్యేక అధికారి గోపాల్ , వెటర్నరీ డాక్టర్ చైతన్య, వివిధ శాఖల అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్,సభ్యులు పాల్గొన్నారు.

పేదల సొంతింటి కల నెరవేరుతుంది

నవతెలంగాణ-అర్వపల్లి

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతో పేదల సొంతింటి కల నెరవేరుతుందని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఉయ్యాలవాడ గ్రామంలో జంగాలు, దళితులకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ముగ్గు పోసి, భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ..గత పదేళ్ల కాలంలో పేదలకు ఒక్క ఇళ్లను మంజూరు చేయకుండా పేదలకు అన్యాయం చేశారన్నారు. పదేళ్ల పాటు కమీషన్లు ఇచ్చే పనులను చేసి, రాష్ట్ర ఖజానాను ఖాళీ చేశారని విమర్శించారు తెలంగాణలో ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇస్తామని రేవంత్ రెడ్డిహామీ నెరవేర్చుతున్నారని అన్నారు . ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్ పర్సన్ ఎల్సోజు చామంతి నరేష్, మండల,గ్రామ ప్రత్యేక అధికారులు శశిధర్ రెడ్డి,బాలు నాయక్, ఏఓ గణేష్,ఏఈ వెంకన్న, పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్ రెడ్డి, ఎంపీడీవో గోపి, నాయకులు కొరపిడత అవిలయ్య,ఇందుర్తి వెంకటరెడ్డి, గుడిపల్లి మధుకర్ రెడ్డి,బీరవోలు విక్రమ్ రెడ్డి, దలవాయి శ్రీధర్,ఊట్కూరు రవీందర్, పాశం భాస్కర్ రెడ్డి, పిట్టల రాంబాబు, మార్కెట్ డైరెక్టర్లు, పంచాయతీ కార్యదర్శులు, ప్రజలు పాల్గొన్నారు.

నేటి నుండి 10వ తరగతి పరీక్షలు

నవ తెలంగాణ-ఆత్మకూరు (ఎస్)

నేటి నుండి జరిగే పదవ తరగతి పరీక్షలకు మండలం లోని 3 పరీక్షా కేంద్రాలలో గురువారం అన్ని ఏర్పాట్లు చేశారు. మండలంలో ఆత్మకూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మోడల్ స్కూల్, నెమ్మికల్ పీజీఎఫ్ ప్రైవేట్ పాఠశాలల్లో మూడు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసి వాటిలో విద్యార్థులు హాల్ టికెట్ నెంబర్లతో పాటు అన్ని ఏర్పాట్లు చేశారు. మండలంలోని మొత్తం 15 పాఠశాలల నుండి 399 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. 3పరీక్షా కేంద్రాలలో 25మంది ఇన్విజిలేటర్‌లు, ముగ్గురు సిఎస్‌లు, ముగ్గురు డీఓలు విధులు నిర్వర్తించనున్నారు. కాగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 150 మంది, మోడల్ స్కూల్లో 106, నెమ్మికల్ పిజిఎఫ్ పాఠశాలలో 143 మంది విద్యార్థులు పరీక్షలు రాసేలా ఏర్పాట్లు చేశారు. ప్రతి పరీక్షా కేంద్రాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తరఫున వైద్య పరీక్షల కోసం ప్రత్యేక క్యాంపును ఏర్పాటు చేశారు.గురువారం ఎంఈఓ ధారాసింగ్ ఎంఆర్సి భవనంలో ఇన్విజి లెటర్ లతో సమీక్ష సమావేశం నిర్వహించి పరీక్షల సమయంలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

మోతె: నేటి నుండి ఏప్రిల్ నాలుగో తారీఖు వరకు 10వ తరగతి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి కే గోపాల్ రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షలు మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని అన్ని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల నుండి 134 విద్యార్థులు వ్రాస్తున్నట్లు తెలిపారు. ఈ పరీక్షలు ఉదయం తొమ్మిదిన్నర గంటల నుండి మధ్యాహ్నం 12:30 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

చిలుకూరు: నేటి నుంచి మండల కేంద్రంలో 10వ తరగతి పరీక్షలు ప్రారంభమవుతున్నాయని మండల ఎంఈఓ గురవయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ నేటి నుంచి మండల కేంద్రంలోని 2 సెంటర్లలో 1.జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో 2.గ్లోబస్ పాఠశాలలో 10 వ తరగతి పరీక్షలు ప్రారంభిస్తున్నామన్నారు గ్లోబస్ పాఠశాలలో సి ఎస్ గా హరికిషన్ రావు జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో సి ఎస్ గా మోతిలాలులను ఎంపిక చేసామన్నారు డి ఓ లుగా వెంకటేశ్వర్లు మరియు మధులను నియమాకాలు చేసినట్లు తెలిపారు . గ్లోబస్ పాఠశాలలో 205మంది విద్యార్థులు జడ్పీహెచ్ఎస్ చిలుకూరు పాఠశాలలో177 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారన్నారు.

11 మందిపై బైండోవర్

నవతెలంగాణ-చింతలపాలెం

మండలానికి సంబంధించి ఇంతకుముందు పాత కేసులలో సంబంధం ఉన్న వివిధ గ్రామాలకు చెందిన 11 మంది వ్యక్తులను చింతలపాలెం తహసీల్దార్ సురేందర్ రెడ్డి వద్ద సత్ప్రవర్తన కోసం బైండోవర్ చేయడమైనదని సిఐ రజిత రెడ్డి అన్నారు. ఈ సత్ప్రవర్తన ఉత్తర్వులు ఎవరైనా ఉల్లంఘించిన ఎడల వారికి ఐదు లక్షల రూపాయల జరిమానా లేదా ఒక సంవత్సరం జైలు శిక్ష విధించబడునని తెలిపారు. ఈ బైండోవర్ కాలపరిమితి ఒక సంవత్సరం వరకు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అంతిరెడ్డి ఉన్నారు.

విశ్వవిద్యాలయంలో ఆంక్షలను ఎత్తివేయాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ప్రభుత్వం విధించినటువంటి ఆంక్షలు ఎత్తివేయాలని ఎస్ఎఫ్ఐ తెలంగాణ టెక్నికల్ రాష్ట్ర కోకన్వీనర్ రమావత్ లక్ష్మణ్ నాయక్ అన్నారు. గురువారంపట్టణంలోని క్రాంతి జూనియర్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసినటువంటి కళాశాల కమిటీ సమావేశంలో పాల్గొని వారన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థి ప్రజా పోరాటాలకు ఉస్మానియా కేంద్రంగా విశ్వవిద్యాలయంలో విద్యార్థి హక్కుల కోసం కాకుండా క్యాంపస్ వెలుపల జరిగే పోరాటాలకు వెన్నుదన్నుగా ఉస్మానియా క్యాంపస్ నిలుస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కళాశాల నాయకులు శివ, సన్నీ, అరవింద్, వేణు, మహేష్, అనిల్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.



భగత్‌సింగ్ స్ఫూర్తితో గంజాయి, డ్రగ్స్ కు వ్యతిరేకంగా పోరాడాలి

నవతెలంగాణ -మునుగోడు

భారత స్వాతంత్ర సమరయోధులు షాహిద్ భగత్ సింగ్ స్ఫూర్తి తోటి యువకులు, విద్యార్థులు డ్రగ్స్, గంజాయికి వ్యతిరేకంగా పోరాడాలని డీవైఎఫ్ఐ జిల్లా సహాయక కార్యదర్శి కట్ట లింగస్వామి కోరారు. గురువారం స్థానిక మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ లా 94వ వర్ధంతిని సందర్భంగా భగత్ సింగ్ స్మారక విద్యార్థి, యువజన ఉత్సవాలలో భాగంగా సే నో టు డ్రగ్స్ అనే పేరు తోటి విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ర్యాలీని ఉద్దేశించి మాట్లాడుతూ ఈ సమాజంలో విద్యార్థులు, యువత గంజాయి, డ్రగ్స్ కి అలవాటు పడుతున్నారని, కొన్నిచోట్ల వీటివల్ల ప్రాణాలు కోల్పోవడమే కాకుండా, సమాజంలో చీడపురుగులుగా తయారవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు బొడ్డుపల్లి నరేష్, యసరని వంశీకృష్ణ, మండల సహాయ కార్యదర్శి యాట శ్రీకాంత్, చెనగోని గణేష్, ఎస్ఎఫ్ఐ నాయకులు మధు, మధుకర్, భాను ప్రకాష్, శశి, వివిధ పాఠశాలల విద్యార్థులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల జీవితాలతో ..
అనుముల ఎస్సీ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ చెలగాటం

- పరీక్షా కేంద్రాలకు విద్యార్థులను పశువుల వాహానాలలో తీసుకెళ్లడం దుర్మార్గం
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మం పాటి శంకర్

నవతెలంగాణ-క్లాక్‌టవర్

విద్యార్థులజీవితాలతో అనుముల ఎస్సీ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ చెలగాటమాడుతోందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు ఆకారపు నరేష్ ఖమ్మంపాటి శంకర్ విమర్శించారు. గురువారం స్థానికంగా వారు విలేకర్లతో మాట్లాడుతూ ఇంటర్ పరీక్షలకు ఎస్ఎల్‌బీసీలో ఉన్న అనుముల గురుకుల కళాశాల విద్యార్థులను నల్లగొండ పట్టణ కేంద్రంలో వివిధ సెంటర్లకు పశువుల వాహనాల్లో ట్రిప్ కి 50మంది చొప్పున తీసుకెళ్లారన్నారు. వెహికల్ కేపాసిటి30మంది మాత్రమే కాని ఈ అనుముల గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడటం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. తక్షణమే ఎస్సీ గురుకులాల సీఓ స్పందించి ఆ ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలని కోరారు. పదోతరగతి విద్యార్థులను ఇలాంటి వాహనాల్లో కాకుండా ఎండ కొట్టకుండా మినీ బస్సులు లేదా ఆటోలు పెట్టి తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఆ సంఘం డివిజన్ కార్యదర్శి మారుపాక కిరణ్ ,, నవదీప్, సాయి,హరీష్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.



నకిరేకల్‌లో కేటీఆర్‌కు ఘన స్వాగతం



నవతెలంగాణ-నకిరేకల్

మాజీ మంత్రి కేటీఆర్ సూర్యాపేట లో జరిగే బహిరంగ సభకు వెళ్తున్న సందర్భంగా నకిరేకల్ పట్టణంలో చందంపల్లి స్టేజి వద్ద బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ నలగాటి ప్రసన్న రాజ్ ఆధ్వర్యంలో కేటీఆర్ కు ఘన స్వాగతం పలికారు. అంతకుముందు ప్రసన్న రాజ్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎల్లపు రెడ్డి సైదిరెడ్డి, కట్టంగూర్ మాజీ పీఏసీఎస్ చైర్మన్ సైదులు,ఊట్కూరి ఏడుకొండలు, మేకల రమేష్, చెరుకు వెంకటాద్రి, బొడ్డు వెంకన్న, మేకల దేవయ్య, జెర్రిపోతుల అంజయ్య, చౌగోని శంకర్, వంటిపాక సుందర్, వెంకన్న అంజయ్య, కృష్ణ, బ్రాహ్మణ చారి పాల్గొన్నారు.

చిరుమర్తి ఆధ్వర్యంలో కేటీఆర్ కు ఘన స్వాగతం

మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో గురువారం సూర్యా పేటకు వెళ్తున్న టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ కు పట్టణంలోని బైపాస్ వద్ద ఘన స్వాగతం పలికారు. పుష్పగుచ్చం అందజేసి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు కొప్పుల ప్రదీప్‌రెడ్డి, సోమయాదగిరి, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు ప్రగడపు నవీన్ రావు, మారం వెంకటరెడ్డి, నాయకులు పెండం సదానందం, ఢైడ పరమేశం, గొర్ల వీరయ్య, నోముల కేశవ రాజు, గుండెగోని జంగయ్య గౌడ్, పేర్ల కృష్ణ కాంత్ వంటలచేతన్, లింగారెడ్డి పాల్గొన్నారు.



మట్టిని తోడేస్తున్నారు...

- చోద్యం చూస్తున్న అధికారులు
- నిబంధనలకు విరుద్ధంగా జేసీబీలతో లోతైన మట్టితవ్వకాలు
- పర్మిషన్ కొంతైతే తవ్వేది ఎంతో ?

నవతెలంగాణ-మోటకొండూరు

వేసవి కాలం వస్తే చాలు మట్టిని కొల్లగొడుతున్నారు.మట్టికి మంచి డిమాండ్ ఉండటంతో పట్టా భూములు కావొచ్చు..అసైండ్ భూమి కావొచ్చు ఏదైనా మైనింగ్, రెవెన్యూ అధికారుల అనుమతి తప్పనిసరి.మట్టి ఉన్న ప్రాంతంలో ఎన్ని క్యూబిక్ మీటర్లకు లీజు ఇవ్వాలో రైతుల పొలాల కోసం అధికారులు లీజుకిస్తారు తవ్వకాలు జరిపే ప్రాంతంలో ఆయా గ్రామ పంచాయతీ కిందకు వస్తే పన్ను చెల్లించాలి ఇదే అదునుగా వ్యవసాయ రంగం పేరు చెప్పి పంట చేల పేరుతో ఇటుకబట్టీలకు ఇతర వ్యాపారం కోసం ప్రతి నిత్యం వివిధ గ్రామాల నుండి అధిక లోడుతో భారీ టిప్పర్లు వెళ్లడంతో రోడ్లన్నీ ధ్వంసం అవ్వడం తో పాటు దుమ్ము ధూళి వచ్చి ఇళ్లలో చేరుతుందని గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. చెరువులో నుండి నల్లమట్టిని తరలిస్తూ (వెంచర్ల కోసం ఎర్ర మట్టిని) జేసీబీలతో లోతుగా మట్టి గుంతలు తీసి టిప్పర్లు అధిక లోడుతో వెళ్తున్నాయి పైగా ప్రస్తుతం ఒంటిపూట బడులు కొనసాగుతుండడం వల్ల చిన్న పిల్లలు రోడ్లపై ఆడుకోవడంతో ఈ భారీ టిప్పర్లతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నారు.రూ.లక్షలు వెచ్చించి వేయించిన రోడ్లన్నీ ధ్వంసమవుతున్నాయి.అధికలోడుతో వస్తున్న టిప్పర్ల పక్కనుండి వెళ్తే వాహనదారులపై మట్టిపెళ్లలు పడి గాయాలపాలవుతున్నారు.చెరువులను కాపాడే ఇరిగేషన్ రోడ్లను కాపాడే ఆర్ అండ్‌బీ అధికలోడ్లను నియంత్రించే ఆర్టీఏ అధికారులు కన్నెత్తి చూడపోవడంతోనే దందా యథేచ్ఛగా సాగుతుందని ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

పర్మిషన్ కొంత.. తవ్వేది చెరువంత

సర్కార్ నుండి కొద్ది మేర అనుమతులు తీసుకొని అంతకు పదింతల మట్టిని తోడేస్తున్నారు.మట్టి తరలింపు కోసం ఇరిగేషన్



అనుమతి తో పాటు గ్రామ పంచాయతీలో తీర్మానం తప్పని సరిగా తీసుకోవాల్సి ఉంటుంది. కొద్దిపాటు మట్టి తరలింపు కోసం పర్మిషన్ తీసుకుని ఆ పర్మిషన్ లెటర్‌తో వందలాది ట్రిప్పుల మట్టిని తరలించుకుపోతున్నారు.రైతుల పొలాల్లో పోసుకునేందుకు ప్రభుత్వం అనుమతి ఇస్తుంది దాన్ని ఆసరా చేసుకొని వ్యాపారులే ఎక్కువగా మట్టి తరలిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. జేసిబీ లతో టిప్పర్ల తో వందలాది లోడ్ ల నల్ల మట్టిని తరలిస్తూ కాంట్రాక్టర్ ల కాసుల వర్షం కురిపించుకుంటున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. చెరువులో ఉన్న భారీ చెట్లను తొలగిస్తూ తన స్వ లాభం కోసం మట్టిని తరలించేందుకు చెట్లను నేల మట్టం చేస్తున్నారన్నారు. వివరాల్లోకి వెళ్తే వారం రోజులుగా రాత్రి పగలు తేడా లేకుండా యథేచ్ఛగా చాడ ,ముత్తిరెడ్డిగూడెం చెరువులో నల్ల మట్టిని తరలిస్తూ రేయింబవళ్ళు అడ్డూ అదుపూ లేకుండా మట్టిని అధికలోడుతో తరలిస్తున్నారు. దీని వల్ల ప్రజలకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారి గోడు వెళ్లబోసుకుంటున్నారు. ఊర చెరువు లోని సారవంతమైన నల్ల మట్టిని తరలించుకుపోతున్నారు రైతుల పొలాల్లో తోలుకోవాల్సిన సారవంతమైన నల్ల మట్టిని ఇతర వ్యాపారం కోసం తరలిస్తున్నారు.ప్రస్తుతం చెరువులో భూ గర్భ జలాలు అడుగంటిపోయి పూర్తిగా ఎండిపోవడంతో చెరువు మట్టిని ఇష్టానుసారంగా గుంతలు పెట్టి వాటిని ఎత్తడం జరుగుతుంది ఇలా చేయడం వలన చెరువులో నీళ్ళు చేరితే అందులో ఎక్కడ గుంతలు ఉన్నాయో అర్థమయ్యే పరిస్థితి ఉండదు.అలాగే మత్స్య సొసైటీ సభ్యులు చాపలు పోసి మళ్ళీ వాటిని పట్టాలన్నా ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.ఇలా చేయడం వల్ల పశువులు నీళ్లకు వెళ్లి ఆ గుంటలో పడే ప్రమాదం కూడా ఉన్నది.వీటన్నిటినీ ఆలోచించకుండానే వ్యాపారస్తులు వారి స్వ లాభం కోసం ఇలా మట్టిని గుంతలు పెట్టి మరీ ఎత్తడం జరుగుతుంది. చెరువు ప్రక్కనే వ్యవసాయ వరి పొలాలు ఉండడంతో అధిక లోడుతో టిప్పర్ ల ద్వారా వచ్చే దుమ్ము ధూళి చేరి పంట నష్టం వాటిల్లుతుందని రైతులు ఆరోపిస్తున్నారు చెరువు లో నింపిన నల్ల మట్టిని కాటేపల్లి గ్రామం మీదుగా వెళ్తున్న టిప్పర్ ల వల్ల ఆ గ్రామ ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు ఇకనైనా అధికారులు స్పందించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని మట్టి రవాణా ను నిలిపి వేయాలని కోరుతున్నారు.తహసీల్దార్‌ను నవతెలంగాణ సంప్రదిస్తే సెలవు లో ఉన్నారు



అధికలోడుతో టిప్పర్లు వెళ్తున్నాయి
కానుగంటి వెంకటేష్

అధిక లోడ్‌తో అతి వేగంగా టిప్పర్లు వెళ్తున్నాయి.ఒక్కో సారి భయంతో పరుగులు తీస్తున్నాం, దుమ్ముధూళితో చేరి అనారోగ్యాల బారిన పడడమే కాకుండా చిన్న పిల్లలు తెలియక రోడ్డుపై వెళ్తే ఆ వేగానికి ప్రాణాలు పోయే ప్రమాదం ఉంది. రాత్రింబవళ్ళు బండ్లు నడవడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. ఎవరికి చెప్పాలో తెలియక ఏమి చేయలేకపోతున్నాం.

నరకయాతన అనుభవిస్తున్నాం
ఎల్లయ్య, కాటేపల్లి గ్రామం



రోజూ టిప్పర్లు నడవడంతో దుమ్మూ ధూళితో నరకయాతన అనుభవిస్తున్నాం. రోడ్డు దాటాలంటేనే ఒక్కోసారి దాట లేకపోతున్నాం. అతివేగంగా టిప్పర్ లు వస్తున్నాయి.గతంలో కూడా దుమ్మూ ధూళితో అనేక మంది అనారోగ్యాల బారిన పడ్డారు.అధికారులు స్పందించి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నా.

చలో జనగామను జయప్రదం చేయాలి

గౌడ సంఘం జిల్లా సెక్రెటరీ చెరుకు లింగం గౌడ్

నవతెలంగాణ-మర్రిగూడ

చలో జనగామ గౌడ సంఘాల సమన్వయ వేదికను జయప్రదం చేయాలని గౌడ సంఘం జిల్లా సెక్రెటరీ చెరుకు లింగం గౌడ్ గౌడ కులస్తులకు పిలుపునిచ్చారు.గురువారం హైదరాబాదులోని కల్లుగీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ నివాసంలో ఆయనతో పాటు చలో జనగామ గౌడ సంఘాల సమన్వయ వేదిక పోస్టర్ ను ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు.బడ్జెట్ లో గౌడ సంక్షేమ నిధి కి 1000 కోట్లు,పెండింగ్ ఎక్స్‌షియా నిధుల విడుదల,ఎక్స్‌షియా సదుపాయం 10 లక్షలకు పెంపు,గీతా కార్మికులకు సేఫ్టీ మోకుల పంపిణీ,ప్రతి జిల్లాలో నీరా కేంద్రాల ఏర్పాటు,అదేవిధంగా ట్యాంక్ బండ్ పై సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం ఏర్పాటు వంటి అంశాలపై చర్చించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి గౌడ కుల సంఘం నాయకులు శ్రీకాంత్ గౌడ్,సీనియర్ నాయకులు కుక్కడపు ముత్యాలు గౌడ్,కుమార్ గౌడ్,సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు



ఎమ్మెల్యే వీరేశంకు ఘన సన్మానం

నవతెలంగాణ -నకిరేకల్

సామాజిక న్యాయసాధనలో ఎస్సీ వర్గీకరణకు రాష్ట్ర అసెంబ్లీలో చట్టబద్ధత కోసం కృషిచేసిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంను గురువారంపట్టణంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మాచర్ల సైదులు మాదిగ ఆధ్వర్యంలో దళిత సంఘాల ప్రతినిధులు శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లింగాల వెంకన్న, బొజ్జ సుందర్, ఎడ్ల ప్రవీణ్, వంటెపాక శ్రీకాంత్ డీజే, వంటెపాక అంబేద్కర్, ఏర్పుల తాజేశ్వర్, చెడిపల్లి కాశీరాం, చెట్టి పెల్లి భాస్కర్, వంటెపాక తిరుపతయ్య, కాటేపల్లి శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

నకిరేకంటి వెంకన్న పరామర్శించిన రవీందర్

నవతెలంగాణ- నకిరేకల్

పట్టణంలోని చీమలగడ్డకు చెందిన ఫ్లవర్ అసోసియేషన్ అధ్యక్షుడు నకిరేకంటి వెంకన్న ఇటీవల అనారోగ్యానికి గురై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. గురువారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ వెంకన్నను పరామర్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గార్లపాటి రవీందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

కేటీఆర్ ను కలిసిన మాజీ సర్పంచ్ బాలకృష్ణ

నవతెలంగాణ-నార్కట్ పల్లి

సూర్యాపేట జిల్లా పర్యటనకు విచ్చేసిన బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్‌ను హోటల్ వివేరా వద్ద చెరువుగట్టు మాజీ సర్పంచ్ బాలకృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. సందర్భంగా కేటీఆర్ బాలకృష్ణతో మాట్లాడుతూ పార్టీ కోసం నిరంతరం కృషి చేసే మీలాంటి యువ నాయకులు పార్టీకి వెన్నుముకలు అని చిరునవ్వుతో ఆప్యాయంగా పలకరించి నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ ప్రభుత్వాన్ని నిలదీయాలని సూచించారని వారు తెలిపారు.

వృద్ధ దంపతులకు సహాయం

నవతెలంగాణ -పెద్దవూర

మండలంలోని పులిచర్ల గ్రామానికి చెందిన కాటేపల్లి సైదులు గ్రామం లో కూలీనాలి చేసుకొని ,ముష్టి అడుక్కొని తన తల్లిదండ్రులను పోషించు కునేవారు. సైదులు అనారోగ్యం తో 10 రోజుల క్రితం మృతి చెందారు. దీంతో వృద్ధతల్లిదండ్రులు కొడుకు మృతి చెందడంతో అనారోగ్యం బారిన పడ్డారు. ఈ విషయం సాధన యువజన సంఘం సభ్యుల ద్వారా తెలుసుకొని గ్రామానికి చెందిన బిక్కు మల్ల వెంకటేశ్వర్లు ఆయన కుమారుడు బిక్కు మల్ల సుధీర్ ఆ వృద్ధ దంపతులకు నెల రోజులు తినడానికి సరిపడే సరుకులు,బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలోసాధన యువజన సంఘం సభ్యులు బుడిగపాక సత్యనారాయణ, బొడ్డుపల్లి చిరంజీవి, కంభంపాటి కృష్ణ పాల్గొన్నారు.

నివేదిత చేయూత

నవతెలంగాణ -పెద్దవూర

నాగార్జునసాగర్ నియోజకవర్గంగుర్రంపోడు మండలం,బుడ్డారెడ్డి గూడెంగ్రామానికి చెందిన బొల్లం నరసమ్మ అనారోగ్యంతో గురువారం మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న పెద్దవూర మండలం, పులిచర్ల గ్రామానికి చెందినఎన్ఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ భారతీయ జనతా పార్టీ నాగార్జునసాగర్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి కంకణాల నివేదిత రెడ్డి నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రజల మనస్సుల్లో చెరగని ముద్ర వేసుకున్న ఆమె అంత్యక్రియలు అనంతరం వచ్చిన బంధువులకు కులస్తులకు 150 మందికి ఉచితంగా భోజనాలు పంపించారు.సందర్భంగా ఆమె మాట్లాడుతూ అణగారిన వర్గాలకు, నిరుపేద కుటుంబాలకు అన్నదానం కోటిగోవుల దాన ఫలితంతో సమానమైనది,దానాలన్నింటిలో కెల్లా అన్నదానం మిన్న మనిషిని పూర్తిగా సంతృప్తి పరిచేది ఒక్క అన్నదానం మాత్రమే అని నిరుపేదల ఆదరిద్దాం అనే సదుద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు నరేష్ అనిల్ , నాయకులు పాల్గొన్నారు.

ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

నవతెలంగాణ- నకిరేకల్

రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా నకిరేకల్ పట్టణంలోని చీమల గడ్డ ప్రాంతంలో ఉన్న మసీదులో ముస్లిం మైనార్టీ సోదరులకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ కార్యక్రమంలోబ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గార్లపాటి రవీందర్ రెడ్డి, ఎండి యూసుఫ్, ఎండి జానీ, ఎండి జలాల్, షరీఫ్ ఉద్దీన్, ఎస్.కె గుల్షన్ వలి, ఎస్.కె సైదులు, ఎస్కే షారుఖాన్, ఎస్.కె మౌలాలి, సల్మాన్, యాహు, షేక్ జహంగీర్, నక్షత్, పందిరి సతీష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ సత్యంను కలిసిన నాయకులు

నవతెలంగాణ-మర్రిగూడ

ఎమ్మెల్సీగా ఎన్నికై మొదటిసారిగా నల్లగొండ జిల్లా కేంద్రానికి వచ్చిన సిపిఐ జిల్లా కార్యదర్శి,ఎమ్మెల్సీ కామ్రేడ్ నెల్లికంటి సత్యంను గురువారం మండల నాయకులు జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు బూడిద సురేష్,ఎమ్మార్పీఎస్ ఎమ్మెస్పి జిల్లా ఉపాధ్యక్షులు జిల్లా తిరుమలేష్ మాదిగ,ఇస్కిల్ల మహేందర్,శేఖర్,మేతరి యాదయ్య,తదితరులు పాల్గొన్నారు..

పదోతరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ -కొండమల్లేపల్లి

నేటి నుంచి జరగబోయే పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి ఆర్. నాగేశ్వరరావు నాయక్ అన్నారు. గురువారం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు హాల్ టికెట్లు అందజేసి మాట్లాడారు. మండల కేంద్రంలో 4 పరీక్ష సెంటర్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 216, తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 245, మట్టిల్ల పాఠశాలలో 152 నాగర్జున గ్రామర్ కాన్సెప్ట్ స్కూల్ పాఠశాలలో 150 మంది విద్యార్థులు మొత్తం నాలుగు సెంటర్లలో కలిపి 763 మంది విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నారని అన్నారు విద్యార్థులు పరీక్ష సమయాన్ని కంటే ముందుగానే ఉదయం 9 గంటల లోపే విద్యార్థులు రావాలని కోరారు.



కొండమల్లేపలి

కట్టంగూర్ : ఈ నెల 21 నుంచి ఏప్రిల్ 2వ తేది వరకు మండలకేంద్రంలో జరగనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఈఓ అంబటి అంజయ్య గురువారం తెలిపారు. మండలంలోని 10 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల, కస్తూర్బా. బీసీ వేల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాల, నల్లగొండ మండలం దండెంపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన మొత్తం 401 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రంలో 200 మంది. సాందీపని ప్రాథమికోన్నత ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 201 మంది. విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. ఇద్దరు చీఫ్ సూపరింటెండెంట్లు, ఇద్దరు డిపార్ట్మెంట్ అధికారులు, 20మంది ఇన్విజిలేటర్లు నియమించినట్లు తెలిపారు. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు పరీక్షలు కొనసాగుతాయని తెలిపారు. విద్యార్థులంతా ఉదయం గం. 8.30 సమయానికే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు.

పెద్ద అడిశర్లపల్లి : నేటి నుండి జరిగే పదవ తరగతి వార్షిక పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ఏర్పాట్లు చేశామని,విద్యార్థులు ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని పి ఏ పల్లి,గుడిపల్లి మండలాల విద్యాధికారులు వెంకటయ్య,సముద్రాల శ్రీనయ్య గురువారం తెలిపారు.పరీక్ష గదిలో అనుసరించాల్సిన విధానంపై ఇన్విజిలేటర్లకు అవగాహన కల్పించారు.డీఓ,సీఎస్ లు పరీక్ష పర్యవేక్షకులుగా ఉంటారు. ఉమ్మడి మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న 315 మంది విద్యార్థులకు రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు.మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 170 మంది,దుగ్యాల గ్రామపంచాయతీ పరిధిలో గల ఆదర్శ పాఠశాలలో 145 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారని తెలిపారు.విద్యార్థులకు త్రాగునీరు,ఓఆర్ఎస్ మందులు అందుబాటులో ఉంచామన్నారు.అన్ని శాఖల అధికారుల సమన్వయంతో పరీక్షలు నిర్వహిస్తున్నమన్నారు.

ఆలేరుటౌన్: ఆలేరు మండల పరిధిలోని పదవ తరగతి పరీక్షకేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని మండల విద్యాధికారి ఎర్ర లక్ష్మి తెలిపారు.మండలకేంద్రంలో గురువారం ఎంఈఓ కార్యాలయం వద్ద చీఫ్ సూపరింటెండెంట్లకు, ఇన్విజిలేటర్లకు పరీక్షల సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యల గురించి వివరించారు.ఆలేరు మండలంలో ఎస్ఎస్సి మార్చ్-2025 బోర్డు ఎగ్జామ్స్ సెంటర్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆలేరు-200,శ్రీ రామకృష్ణ విద్యాలయం ఆలేరు-200, జెంఎజె హైస్కూల్ ఆలేరు-185 మంది విద్యార్థులు,మొత్తముగా ఆలేరు మండలంలో 585 మంది విద్యార్థులు తేది 21 నుండి జరగబోయే ఎస్ఎస్సి మార్చి-2025 బోర్డు ఎగ్జామ్స్ హాజరవుతున్నారని తెలియజేశారు.వి ద్యార్థులు ఒక గంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలన్నారు.

గుండాల: నేటి నుండి ఏప్రిల్ రెండవ తారీకు వరకు జరిగే పదవ తరగతి వార్షిక పరీక్షలకు ఏర్పాట్లు సర్వం సిద్ధం చేశామని ఎంఈఓ మన్నె అగ్గి రాములు తెలిపారు.గురువారం ఆయన ఇన్విజిలేటర్లకు పరీక్షల నిర్వహణపై పలు సలహాలు,సూచనలు చేశారు.గుండాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించే పరీక్షకేంద్రంలో 250 మంది విద్యార్థులు హాజరు కానున్నారని,అవకతవకలు జరగకుండా సీసీకెమెరాల నిఘాలో పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు.విద్యార్థులు పరీక్షాకేంద్రానికి 8.30 గంటలకు చేరుకోవాలని,9 గంటలకు హాల్‌లోకి అనుమతిస్తామని తెలిపారు.

శ్రీ వైష్ణవి జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో షార్ట్ టర్మ్ జేఈఈ, నీట్, ఎంసెట్ కోచింగ్

నవతెలంగాణ-భువనగిరి

శ్రీ వైష్ణవి జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో షార్ట్ టర్మ్ జేఈఈ, నీట్, ఎంసెట్-2025 తరగతులు మార్చ్ 24 నుండి ప్రారంభిస్తున్నామని వైష్ణవి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మధిర మల్లేశం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 11 ఏండ్లుగా ఎంసెట్, జేఈఈ, నీట్ లాంగ్ టర్,షార్ట్ టర్మ్ తరగతులు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.మూడేండ్ల నుండి తెలుగు రాష్ట్రాలలో ప్రముఖ కోచింగ్ అకాడమీ అయినా ఐకాన్ అకాడమీ వారి షెడ్యూల్ ను పాలో అవుతూ ఎంతోమంది విద్యార్థులను ఇంజనీర్లు, డాక్టర్లుగా, ఫార్మసిస్టులుగా తయారు చేయడం జరిగిందన్నారు. గత సంవత్సరం ఎంసెట్ ఇంజనీరింగ్ విభాగంలో 1540 ర్యాంకుతో పాటు పదివేల లోపు 26 ర్యాంకులు సాధించడం జరిగింది.అలాగే 75 మంది విద్యార్థులకు పైగా ఫ్రీ సీట్ సాధించారని పేర్కొన్నారు.

మా కోచింగ్ ప్రత్యేకతలు.....

రెండు సంవత్సరాల సిలబస్‌ను కేవలం 40 రోజులలో పూర్తి చేయాలంటే పటిష్టమైన ప్రణాళిక, నిష్ణాతులైన అధ్యాపక (20o సం ల అనుభవం గల) బృందం బోధన చేస్తున్నామన్నారు.ప్రతి సబ్జెక్టుకు ఇద్దరు అధ్యాపకులతో డబుల్ ట్రాక్ సిస్టం ద్వారా క్లాసుల నిర్వహణ,రోజువారి, వారాంతపు పరీక్షలు నిర్వహిస్తామన్నారు. పరీక్షల మూల్యాంకన అనంతరం సందేహాల నివృత్తి చేస్తామన్నారు. పూర్తి సిలబస్ అనంతరం మూడు మోడల్ టెస్టుల నిర్వహిస్తామన్నారు.ప్రతి కళాశాల టాప్ 2 విద్యార్థులకు, తల్లిదండ్రులు లేని విద్యార్థులకు ఫ్రీ కోచింగ్ ఇస్తున్నారు. వివరాలకు 9247797248, 9493887248 సంప్రదించాలని కోరారు.

మల్లు స్వరాజ్యం ఆశయాలను కొనసాగించాలి

నవతెలంగాణ- వేములపల్లి



వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం ఆశయాలు కొనసాగించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పాదూరు శశిధర్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో మూడవ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటాలు కొనసాగించారన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు రాగిరెడ్డి మంగారెడ్డి,పోలబోయిన వరలక్ష్మి,రైతు సంఘం జిల్లా నాయకులు పాల్వాయి రాంరెడ్డి,డివైఎఫ్ఐ జిల్లా నాయకులు చల్లబట్ల ప్రణీత్ రెడ్డి, మండల నాయకులు వడ్డగాని సైదులు, మద్దిరాల సత్తిరెడ్డి ,రెమడాల బిక్షం, కోడి రెక్క వెంకన్న ,కందు ల నాగిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సుకన్య, పద్మపాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్షా సామగ్రి అందజేత

నవతెలంగాణ- మిర్యాలగూడరూరల్

పట్టణంలోని గర్ల్స్ హై స్కూల్, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యను విద్యార్థులకు మిర్యాలగూడ సేవా భారతి ఆధ్వర్యంలో ఏ ఎస్ ఆర్ ద్రోణ స్కూల్ యాజమాన్యం వారు గురువారం పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సేవా భారతి ప్రముఖ్ ప్రీతం రాజు మాట్లాడుతూ చిలుకూరి బాలాజీ టెంపుల్ శివాలయం ప్రధాన అర్చకులు సురేష్ ఆత్మా రామ్ చే ప్రత్యేక పూజలు నిర్వహించి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ అంజయ్య, ఏ ఎస్ ఆర్ ద్రోణ స్కూల్ యాజమాన్యం రామకృష్ణారెడ్డి, సతీష్ రెడ్డి, బాలికల ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

శ్రీవిశ్వావసు నామ సంవత్సర పంచాంగ ఆవిష్కరణ

నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్

షడ్రుచుల కలయిక మాదిరిగానే బ్రాహ్మణ బంధు సోదరులు ఐక్యంగా ఉండాలని మిర్యాలగూడ పట్టణంలో జరిగిన శ్రీ విశ్వావసు నామ సంవత్సర పంచాంగ ఆవిష్కరణ సభలో వక్తలు అభిప్రాయపడ్డారు. గురువారం స్థానిక శివాలయంలో అర్చక పురోహిత సమైక్య మిర్యాలగూడ శాఖ ఆధ్వర్యంలో శ్రీ విశ్వావసు సంవత్సరం పంచాంగం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా వైదిక బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు గుదే లక్ష్మీ నరసయ్య శర్మ మాట్లాడుతూ బ్రాహ్మణ సోదరులు సమిష్టిగా ఉంటూ సంఘంలో వెనుకబడిన వారికి చేయూతనివ్వాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం పలువుర్ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ జిల్లా అధ్యక్షులు రాయప్రోలు మురళీమోహన్ శర్మ , ధూప దీప నైవేద్యం అర్చక సంఘం జిల్లా అధ్యక్షులు పైడిమర్రి ప్రసాద్ శర్మ , వినాయక సేవా సమితి అధ్యక్షులు కాటేపల్లి లక్ష్మీనరసింహ మూర్తి, బ్రాహ్మణ అఫీషియల్ ప్రొఫెషనల్ సంఘం అధ్యక్షులు బోయినపల్లి వెంకటరమణారావు , చిట్యాల శ్రీనివాస్ శర్మ ,పులి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

న్యాయ వ్యవస్థలో మూడేండ్లకోసారి బదిలీలు నిర్వహించాలి

నవతెలంగాణ-రామన్నపేట

న్యాయవ్యవస్థలో మూడేండ్లుగా ఒకే చోట పనిచేస్తున్న వారిని బదిలీ చేయాలని లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, చౌటుప్పల్ కోర్ట్ బార్ అసోసియేషన్ లైబ్రరీ కార్యదర్శి, ప్రముఖ హైకోర్టు న్యాయవాది నర్రి స్వామి కోరారు.గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా పర్యటనలో భాగంగా రామన్నపేట కోర్టు ఆవరణలోని బార అసోసియేషన్ హాలులో లాయర్లకు సంబంధించిన క్యాలెండర్ను న్యాయవాదులకు, కక్ష దారులకు ఉచితంగా పంపిణీ చేశారు డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూటర్ లో పనిచేయుచున్న పీపీ,ఏపీపీలో నియామకంలో, ట్రాన్స్ఫర్ విషయంలో జరుగుతున్న అవినీతిని అరికట్టాలన్నారు. సమాజంలో న్యాయవాదులపై గౌరవాలు పెరగాలంటే న్యాయవ్యవస్థలో జూనియర్ న్యాయవాదులకు వృత్తిపరమైన శిక్షణా తరగతులను ప్రభుత్వం నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గాలి లింగయ్య, ఐలూ జిల్లా ఉపాధ్యక్షుడు మామిడి వెంకట్రెడ్డి,డి.సత్తయ్యగౌడ్, బార్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి ఎం.రమేష్, సీనియర్ న్యాయవాది డేవిడ్, రాందాస్, దినేష్ మనోజ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

నవతెలంగాణ-అడ్డగూడూరు

అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. మండలపరిధిలోని మానాయకుంట గ్రామంల ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా మొదటి విడత కింద 59 ఇందిరమ్మ ఇండ్లు మంజూరుకాగా అందులో భాగంగా గురువారం మారుతి లింగయ్య ఇంటి నిర్మాణానికి ముగ్గు పోసి, భూమి పూజ చేసి శంకుస్థాపన చేసి మాట్లాడారు. మండల పరిధిలోని రోడ్లు లేని గ్రామాలకు రోడ్లు వేయించే బాధ్యత తనదన్నారు . మానాయకుంట మూసి నది వద్ద నీరు నిల్వ ఉండడానికి చెక్డ్యాములు నిర్మిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి, మహిళా అధ్యక్షురాలు అంజమ్మ, ఎంపీడీవో శంకరయ్య, డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ,సింగిల్ విండో చైర్మెన్ నిరంజన్రెడ్డి, మోత్కూర్ మార్కెట్ కమిటీ చైర్మెన్ విమల, మోత్కూర్ మార్కెట్ కమిటీ వైస్చైర్మెన్ లింగాల నర్సిరెడ్డి, డైరెక్టర్ బాలెంల విద్యాసాగర్, బొమ్మగాని లక్ష్మయ్య పాశం సత్యనారాయణ,దేశ బోయిన వీరయ్య,దేశబోయిన శ్రీను, కడారి శ్రీను, తరాలశ్రీశైలం, బోడయాదగిరి, యాకయ్య, లింగయ్య, మల్లయ్య, లింగమల్లు,వినోద యాదమ్మ పాల్గొన్నారు.

వాజ్ పేయ్ శతజయంతి ఉత్సవాల సమీక్షా సమావేశం

నవ తెలంగాణ -నకిరేకల్

భారత రత్న మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి శత జయంతి ఉత్సవాల సమీక్షా సమావేశం గురువారం నకిరేకల్ లో జరిగింది. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మండల వెంకన్న దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి చినేని జాని, జిల్లా నాయకులు గుడుగుంట్ల సాయన్న, గర్రె మురళి మోహన్, మండల అధ్యక్షులు బుడిగ సైదులు , పిట్టల వెంకన్న, నీలం నాగరాజు, నాయకులు చనగాని రాములు, బండమిది శ్రీకాంత్ , పబ్బు వెంకన్న, గడ్డం వేణు గోపాల్ రెడ్డి, పందాల సైదులు పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలి

నవతెలంగాణ- నార్కట్పల్లి

గ్రామాలలో నీళ్లు లేక వరిచేలు ఎండిపోతున్నాయని , నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి చింతపల్లి బయ్యన్న, రైతు సంఘం జిల్లా నాయకులు ఎస్ఆర్ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని కొత్తగూడెం, బి వెల్లంల, ఏపీ లింగోటం గ్రామాలలో ప్రజాపోరు లో భాగంగా సీపీఐ (ఎం) ఆధ్వర్యంలో ఎండిపోయిన వరిచేలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారులు ఉదయ సముద్రం ప్రాజెక్టు నీళు నింపి రైతులకు అందిస్తున్నామని చెప్తున్నారు కానీ ఈ మండలంలో ఏ ఒక్క రైతుకు ఈ నీళ్లు అందలేదన్నారు. దీంతో పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. పంట నష్టం కింద గ్రామాలలో పర్యటించి ప్రతి రైతుకు ఎకరానికి రూ.30 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కార్యదర్శి చెరుకు పెద్దులు, ఆ పార్టీ మండల కమటీ సభ్యులు కుమ్మరి శంకర్,దండు రవి, బొల్లెటద్దు సైదులు, సోమనబోయిన సైదులు, మైళ్ళ రామలింగం, రైతులు మైళ్ళ నరసింహ, శ్రీను,గోపాలు, యాదయ్య,కోమటిరెడ్డి నర్సిరెడ్డి,యాదయ్య, సాయిబాబా, తదితరులు పాల్గొన్నారు.

పల్లె రవికుమార్ ను పరామర్శించిన నాగరాజు

నవతెలంగాణ-మర్రిగూడ

కాలికి గాయమైన రాష్ట్ర కల్లుగీత కార్పోరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ ను గురువారం హైదరాబాదులోని ఆయన నివాసంలో మండలానికి చెందిన ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు బూరుగు నాగరాజు గుప్తా పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవడం జరిగింది.ఆయన వెంట ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి రాష్ట్ర మీడియా కమిటీ చైర్మన్ ఆలంపల్లి ఉదయ్ కుమార్ ఉన్నారు.

బాల్య మిత్రునికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ- నకిరేకల్

మండలంలోని తాటికల్ గ్రామానికి చెందిన జిల్లా వెంకటయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1986 87 బ్యాచ్ కు చెందిన పదవ తరగతి మిత్రులు అసోసియేషన్ తరపున స్వచ్ఛందంగా విరాళాలు సేకరించారు సేకరించిన విరాళాలు రూ. 25 వేలు మృతుని కుమార్తె పేరు పై ఫిక్స్ ఢ్ డిపాజిట్ చేశారు. అనంతరం నెలకు సరిపోను నిత్యవసరాలను ఆ కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు సూదిని శ్రీనివాస్ రెడ్డి, లయన్ రావిరాల అశోక్, కొండ కాటమయ్య , మిరియాల రమేష్, కె. రవికుమార్, ఎం. శీను పాల్గొన్నారు.

కేటీఆర్ సమావేశానికి తరలిన బీఆర్ఎస్ శ్రేణులు



నవతెలంగాణ-నూతనకల్

జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా పాల్గొని నిర్వహిస్తున్న బీఆర్ఎస్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశానికి గురువారం మండల కేంద్రం నుండి భారీ సంఖ్యలో ఆ పార్టీ నాయకులు ద్విచక్ర వాహనాల ర్యాలీగా తరలి వెళ్లారు. సమావేశానికి తరలి వెళ్లిన వారిలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్, తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గాజుల తిరుమలరావు , ప్రధాన కార్యదర్శి సాయిల్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు గాడ్దుల లింగరాజు మందడి సోమిరెడ్డి,బిక్కి బుచ్చయ్య గౌడ్, బత్తుల విద్యాసాగర్, ఉప్పుల వీరు యాదవ్, మహేశ్వరం మల్లికార్జున్ గుగులోతు సురేందర్ నాయక్, కొచ్చర్ల బాబు ఉన్నారు.

పెన్పహాడ్: మండల కేంద్రంలో సూర్యాపేట జిల్లా బీఆర్ఎస్ కార్యనిర్వహక సమావేశానికి ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు విచ్చేసిన సందర్భంగా అనంతారం, చీదేల, భక్తాలపురం దూపాడు, చెట్ల ముకుందాపురం గాజుల మల్కాపురం మండల చుట్టుపక్కల గ్రామాల నుండి బైక్ ర్యాలీతో తరలి వెళ్లారు.

తిరుమలగిరి: సూర్యాపేట జిల్లా కేంద్రంలో కేటీఆర్ సమావేశానికి తిరుమలగిరి మండల కేంద్రం నుంచి పార్టీ మండల అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్ రెడ్డి ఆధ్వర్యంలో సూర్యాపేటకు భారీ బైక్ ర్యాలీతో వెళ్లారు. ఈ సందర్భంగా రఘునందన్ రెడ్డి మాట్లాడుతూ రైతులు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం నిలదీసేందుకు ఉద్యమ కార్యాచరణ రూపొందించడం జరుగుతుందన్నారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్, జిల్లా నాయకులు దూపటి రవి, నరోత్తం రెడ్డి, పానుగంటి నరసింహ రెడ్డి, వేల్పుల లింగయ్య, బర్ల వెంకన్న, ఎర్ర శ్రీను, ఆకుల వీరయ్య, గొలుసుల మల్లయ్య, సురేందర్, నాయిని మల్లయ్య, కందుకూరి బాబు, నాయిని ఉపేందర్, పొట్టి ఎల్లయ్య, కోటగిరి నరేష్, దయా యాదవ్, రమేష్, దేవా, రవి, నాగరాజు, అంజి, జాని పాల్గొన్నారు.

కోదాడ టౌన్: ఏప్రిల్ 27 వరంగల్లో నిర్వహించే బీఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ సంబరాలను విజయవంతం చేసేందుకు గురువారం సూర్యాపేట జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశం కార్యక్రమానికి కోదాడ మండల పార్టీ ఆధ్వర్యంలో మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో బయలుదేరారు. వెళ్లినవారిలో మాజీ ఎంపీపీ కవితా రెడ్డి, మండల కార్యదర్శి శెట్టి సురేష్ నాయుడు, పట్టణ నాయకులు కర్ల సుందర బాబు తదితరులు పాల్గొన్నారు.

చింతలపాలెం: కేటీఆర్ సమావేశానికి భారీగా తరలి వెళ్లారని ఆ పార్టీ మండల అధ్యక్షుడు మదిర సత్యనారాయణ రెడ్డి అన్నారు. తరలి వెళ్లిన వారిలో ఆ పార్టీ మాజీ మండల అధ్యక్షులు మోర్తల వెంకటరెడ్డి, ఎంపీపీ కొత్తమద్ది వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీ పోల్నేడి శ్రీనివాస్, గోపిరెడ్డి శివారెడ్డి, శురంశేటీ హనుమంతరావు, కాకునూరీ గోవిందరెడ్డి, షేక్ శబిల్, చింతీర్యల శ్రీను, దొంగల సైదులు, గంధం హనుమంతరావు, అలేటి కోటేశ్వరరావు, ఉసిరికాయల గోవిందు, కొమ్ము సురేష్, సోమ శ్రీను, మెడిశటీ రామయ్య, రౌత్ వెంకయ్య, రామ బాలాజీ, షేక్ మస్తాన్, గరికపాటి లక్మీనారాయణ, కస్థల హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆస్తి పన్ను చెల్లించని షాపులు, లాడ్జిలు సీజ్

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ మునిసిపల్ పరిధిలో ఆస్తిపన్ను చెల్లించని దుకాణాలు, లాడ్జిలను సీలు వేసే కార్యక్రమం ఐదో రోజు గురువారం కొనసాగింది. సాగర్ రోడ్డు హనుమాన్ పేట ఫ్లై ఓవర్ వద్ద ఉన్న అతిధి లాడ్జి, అనుబంధ దుకాణాలు సుమారు రూ.3,92,844లు బకాయి ఉండటంతో దుకాణాలు, లాడ్జిలకు సీలు వేశారు. అదేవిధంగా డాక్టర్స్ కాలనీలో మేఘన ఆటో కన్సల్టెంట్ రూ.2,78,000లు బకాయి ఉండగా రెడ్ నోటీసు ఇచ్చిన అనంతరం చెల్లించక పోవడంతో సీలు వేశారు. కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ ఎండి. యూసుఫ్, రెవిన్యూ ఆఫీసర్ జి. జ్ఞానశ్వరి, సిబ్బంది, పారిశుద్ధ్య సిబ్బంది కూడ పాల్గొన్నారు.

సీఎం చిత్ర పటానికి పాలాభిషేకం

నవ తెలంగాణ- త్రిపురారం

ఎస్సీ వర్గీకరణ బిల్లు, బీసీల రిజర్వేషన్ బిల్లు కు అసెంబ్లీ ఆమోదం పొందిన సందర్భంగా గురువారం మండల కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుచ్చి రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ వర్గీకరణ బిల్లు కు సంపూర్ణ మద్దతు ఇచ్చి బిల్లుకు ఆమోదం తెలపడం చాలా హర్షణీయమన్నారు. అదే సమయంలో బీసీ లో రిజ్జర్వేషన్ పెంపు బిల్లును ఆమోదించడం చాలా గొప్ప విషయమన్నారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమన్నారు. యువనేత రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు తెలంగాణలో ఇచ్చిన అన్ హామీలను నెరవేర్చేందుకు ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తుందన్నారు. ఈ కార్ర్యమంలో కాంగ్రెస్ మండల పార్టీ కార్యనిర్వహక అధ్యక్షుడు బిట్టు రవి, గ్రామ శాఖ అధ్యక్షడు అనుముల వెంకట్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు పద్మ, మాజీ మార్కెట్ చైర్మన్ మర్ల చంద్రా రెడ్డి, మాజీ యూత్ కాంగ్రెస్ నాయకులు నర్సీ, వేణు గౌడ్, అంబటి సోమయ్య, రామచంద్రయ్య, మాజీ ఎంపీటీసీలు గట్టు యాదగిరి, రాము, మాజీ సర్పంచులు, అవి రెండ్ల వీరయ్య, నాగరాజు గౌడ్, హనుమయ్య, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యంతో చదివి ప్రతిభ చాటాలి

నవతెలంగాణ -కొండమల్లేపల్లి

నేటి నుండి జరిగేటటువంటి ఎస్ ఎస్ సి పదవ తరగతి పరీక్షలు విద్యార్థులు అధైర్య పడకుండా మనోధైర్యంతో పరీక్షలు రాసి మంచి ప్రతిభ కనబరచాలని మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలో పదవ తరగతి పరీక్షలు రాయబోయే విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ విద్యార్థులంటూ విషెస్ చేస్తూ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు తమ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని అధైర్య పడకుండా పరీక్షలు రాసి పాఠశాలలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి గుర్తింపు తీసుకువచ్చేలా ప్రతిభ చాటాలని కోరారు.

యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

నవతెలంగాణ-నకిరేకల్

విద్యార్థులు యువత డ్రగ్స్ గంజాయి మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని నకిరేకల్ ఎస్సై లచ్చిరెడ్డి కోరారు. గురువారం షాహిద్ భగత్ సింగ్ స్మార్త యువజన ఉత్సవాల సందర్భంగా ఎస్ఎఫ్ఐ ,డీవైఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలో నిర్వహించిన ర్యాలీని నకిరేకల్ ఎస్సై లచ్చిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మళ్లం మహేష్ మాట్లాడుతూ విద్యార్థులు,యువత డ్రగ్స్, గంజాయి లాంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి ముస్కు రవీందర్, ప్రజా సంఘ నాయకులు బొజ్జ చిన్న వెంకులు, రాచకొండ వెంకన్న, వంటెపాక కృష్ణ, వంటేపాక వెంకటేశ్వర్లు, విద్యార్థులు పాల్గొన్నారు..

నేటి నుండి పదోతరగతి పరీక్షలు

నవతెలంగాణ-పెన్ పహాడ్

నేటి నుండి ఏప్రిల్ 4వరకు పదో తరగతి పరీక్షలు నిర్వహించనున్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల, ఎంపీపీఎస్ పాఠశాలల్లో రెండు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. కాగా మండలంలోని ఎనిమిది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, కేజీబీవీ, అనాజిపురం మోడల్ స్కూల్, దోసపహెడ్ లోని మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాలలకు చెందిన 312 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు ఎంఈఓ నకిరేకంటి రవి తెలిపారు 144 సెక్షన్ విధించాలని తహసిల్దార్ లాలు నాయక్,ఎంపీడీవో వెంకటేశ్వరరావు, ఎస్సై కస్తాల గోపికృష్ణకు లెటర్ అందించినట్లు తెలిపారు పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు అన్ని రకాల మౌలిక వసతులు పూర్తి చేశామని అన్నారు పరీక్షలకు హాజరైన విద్యార్థులకు నెంబర్లు సిట్టింగ్ అరేంజ్మెంట్లను సూపరిండెంట్లు, డిపార్ట్మెంట్ అధికారులతో కలిసి పరిశీలించినట్లు తెలిపారు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసిన పాఠశాలలో మధ్యాహ్నం ఒంటిగంట నుండి ఐదు గంటల వరకు విద్యార్థులకు ఒక్క పూట పాఠశాలలు ఉంటాయని అన్నారు ఈ పరీక్ష కేంద్రాల్లో ఇరువురు చీఫ్ సూపరింటెండెంట్లు, ఇరువురు డిపార్ట్మెంట్ అధికారులు, 18 మంది ఇన్విజిలేటర్లు విధులకు హాజరుకానున్నట్లు తెలిపారు విద్యార్థులు పరీక్షలకు సక్రమంగా హాజరై ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ సూపరింటెండెంట్లు వెంకటయ్య, శోభన్ బాబు, డిపార్ట్మెంట్ అధికారులు బాషిద్,నరస కుమారి తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి పటానికి పాలాభి షేకం

నవతెలంగాణ -పెద్దవూర

బీసీలకు 42 శాతం రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ బిల్లులను అసెంబ్లీ ఆమోదించడంపై హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి ఫోటోకి గురువారం పెద్దవూర కాంగ్రెస్ మండల అధ్యక్షులు పబ్బు యాదగిరి గౌడ్ పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో హాలియా మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఊరే వెంకన్న,పులిమల కృష్ణారావు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాటపల్లి వెంకటయ్య,కోట లక్ష్మయ్య మండల యూత్ నాయకులు కిలారి మురళి యాదవ్, ఊరే సైదయ్య,కోట అంజి, ఊరే సైదులు, రావుల సైదులు, అయితేబోయిన అంజి గౌడ్, మున్నా, ముని పాల్గొన్నారు.